జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 28 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 293 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:38 AM , సూర్యాస్తమయం : 06:03 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## గంజాయి సాగుకు హిమాచల్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**పారిశ్రామిక గంజాయి సాగుగా చట్టబద్ధం**

న్యూఢిల్లీ,డిసెంబరు27 (ప్రజాజ్యోతి): హిమాచల్ ప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు ప్రభుత్వం సంచలన నిర యం తీసుకుంది. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాల కోసం వినియోగించే గంజాయి (హెంప్) సాగును నియంత్రిత పద్ధతిలో చట్టబద్ధం

మిగతా1 2లో..

## భారీగా పెరిగిన బంగారం ధరలు

**రెండున్నర లక్షలకు చేరిన కిలో వెండి**

హైదరాబాద్,డిసెంబర్27(ప్రజాజ్యోతి): వెండి, బంగారం ధరలు మరోమారు భారీగా పెరిగాయి. వరుసగా రోజూ వేలల్లో పెరుగూత పోతున్నాయి. తాజాగా కిలో వెండి ధర

మిగతా 2లో..

# ఉక్రెయిన్‌పై రష్యా భారీ క్షిపణి, డ్రోన్ దాడులు

**ట్రంప్, జెలెన్స్కీ భేటీకి ముందురోజే దాడులు**

**కీవ్‌తో పాటు పరిసర ప్రాంతాలపై ప్రభావం**

**కీవ్ నగరమంతా భారీ పేలుళ్ల శబ్దాలు**

న్యూఢిల్లీ,డిసెంబరు27 (ప్రజాజ్యోతి): ఉక్రెయిన్ రాజధాని కీవ్ మరోసారి రష్యా దాడులతో దద్దరిల్లింది. స్థానిక కాలమానం ప్రకారం డిసెంబర్ 27వ తేదీన అర్ధరాత్రి సమయంలో కీవ్‌తో పాటు పరిసర ప్రాంతాలపై భారీ స్థాయిలో క్షిపణులు, డ్రోన్లతో దాడి జరిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ భేటీకి కేవలం ఒకరోజు ముందే ఈ దాడి జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కీవ్ ఇండిపెండెంట్ కథనం ప్రకారం, రష్యా ఈ దాడుల్లో అత్యాధునిక ఆయుధాలను వినియోగించింది. కీవ్‌పై కింజాల్ హైపర్సోనిక్ క్షిపణులు, ఇస్కాండర్ బాలిస్టిక్ మిసైళ్లు, కాలిబర్ క్రూయిజ్ మిసైళ్లు ప్రయోగించింది. అదే సమయంలో అనేక డ్రోన్లను కూడా గగనతలంలోకి పంపింది. నగరమంతా పేలుళ్ల శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు.కీవ్ పరిసర ప్రాంతమైన కీవ్ ఒబ్లాస్ట్‌లో కూడా పేలుళ్లు చోటుచేసుకున్నాయి. రాజధానికి ఈశాన్యంగా 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రోవరీ పట్టణంలో దాడుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆ ప్రాంతంతో పాటు సమీప

మిగతా 2లో..



## ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి
# తీవ్ర ముప్పు

**ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు నష్టం**

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే**



న్యూఢిల్లీ,డిసెంబరు27 (ప్రజాజ్యోతి): దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఖర్గే పలు కీలక అంశాలపై మాట్లాడారు. నరేగా రద్దును మహాత్మాగాంధీకి అవమానంగా, 'రైట్ టు వర్క్'పై మోదీ సర్కార్ క్రూర దాడిగా ఖర్గే అభివర్ణించారు. 'పేదల కడుపుపై తన్నిన మోదీ ప్రభుత్వం... పేదల కంటే కార్పొరేట్ల లాభాలే ముఖ్యం' అని ఖర్గే విమర్శించారు. ఐఖం హయాంలో అమలైన హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. 2006లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఈ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చిందని, దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిందని, పేదరికం నుంచి బయటపడ్డ తరాన్ని సృష్టించిందని ఖర్గే చెప్పుకొచ్చారు. ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారని మండిపడ్డారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనేనని, రైతు ఉద్యమంలా దేశవ్యాప్త పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఓఉఔఖీఇఉంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సభ్యులకు ఖర్గే సూచించారు. కాంగ్రెస్ 'సంస్థా సృజన అభియాన్'ను కొనసాగిస్తామని ఖర్గే తెలిపారు. 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయిందని, బూత్ స్థాయి వరకూ పార్టీని బలోపేతం చేస్తున్నామని ఖర్గే చెప్పారు. 2026 ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమని ఆయన ప్రకటించారు.

## పంచాయితీ ఎన్నికలు
# క్వార్టర్ మాత్రమే

**సెమి ఫైనల్, ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్**

**పంచాయితీలకు మీ అబ్బ సొమ్ము ఇవ్వడం లేదు**

- రెండేళ్లలో గ్రామాలను పడావుపెట్టిన ఘనత రేవంత్‌ది
- మళ్లీ కేటీఆర్ సిఎం కావాలన్నదే జనం మాట
- ఒక్క భాషలో తిడితే.. మూడు భాషల్లో తిడుతా
- పంచాయితీ ఎన్నికల్లో పోరాటం అద్భుతం
- 3,400 తండాలను పంచాయితీలు చేసిన కేసీఆర్
- గిరిజనుల రిజర్వేషన్‌లను 10 శాతానికి పెంపు
- కేసీఆర్ హయాంలోనే అభివృద్ధికి చిరునామా
- రేవంత్ రెడ్డి గాలికి ముఖ్యమంత్రి అయ్యాడు
- మహబూబాబాద్ సర్పంచ్‌ల సభలో కేటీఆర్ ఎదురుదాడి



మహబూబాబాద్,డిసెంబరు27 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమి ఫైనల్, ఫైనల్ పోటీలు ముమ్ముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమిఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అన్నారు. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు..

మిగతా 2లో..

## ఆరుసార్లు గెలిచా..

- ఉప ఎన్నిక వచ్చినా మళ్లీ గెలుస్తా
- రాజీనామా చేసినా.. విజయం తనదే
- దానం నాగేందర్ ఆసక్తికర కామెంట్



హైదరాబాద్,డిసెంబరు27 (ప్రజాజ్యోతి): పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై వేటు పడనుందనే ప్రచారం నేపథ్యంలో ఆయన తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు ఉదయం హిమాయత్ నగర్ డివిజన్ కార్యకర్తలతో ఎమ్మెల్యే దానం నాగేందర్ భేటీ అయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలే తన బలమని చెప్పారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానంటే దానికి కారణం తన కార్యకర్తలేనని, వారి అండతోనే తాను ధైర్యంగా ముందుకు వెళుతున్నానని చెప్పారు. ఖైరతాబాద్ లో ఉప ఎన్నిక వస్తే తాను మరోసారి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.వ్యక్తిగత విమర్శలు పక్కన పెట్టి అభివృద్ధిపై చర్చకు రావాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ కు దానం నాగేందర్ సవాల్ విసిరారు.

మిగతా 2లో..

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

- ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నాం
- హైదరాబాద్‌కు నేరస్థులు రావాలంటే భయపడాలి
- కఠినంగా వ్యవహరిస్తూ గట్టి చర్యలు తీసుకుంటున్నాం
- గతేడాది కాలంలో నగరంలో తగ్గిన నేరాల సంఖ్య
- న్యూ ఇయర్ వేడుకల్లో అప్రమత్తంగా ఉండాల్సిందే
- వార్షిక నివేదిక విడుదల సందర్భంగా సీపీ సజ్జనార్



హైదరాబాద్, డిసెంబరు27 (ప్రజాజ్యోతి): నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా

మిగతా 12లో..

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

- ఏడాది తరవాత పోలీసుల ఛార్జ్‌షీటు
- 23మందిపై అభియోగాలు..
- ఎ11గా నటుడు అల్లు అర్జున్

హైదరాబాద్, డిసెంబర్27(ప్రజాజ్యోతి): సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖలు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ-11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప-2 బెనిఫిట్ షో కోసం

మిగతా 12లో..

## మళ్లీ యూరియా కష్టాలు మొదలు

**చల్లటి చలిలో క్యూలు కడుతున్న రైతులు**

వరంగల్,డిసెంబర్27(ప్రజాజ్యోతి): ఎరువుల కష్టాలు తీరడం లేదు. యాప్ వచ్చినా యూరియా కష్టాలు షరామామూలు అన్నట్లుగా సాగుతున్నయి. చల్లని చలిలో రైతులు క్యూలో చెప్పులు, కర్రలు పెట్టి పడిగాపులు పడుతున్నారు. పలు గ్రామాల్లో రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. యూరియా ఇప్పించండని వేడుకుంటున్నారు.

మిగతా 12లో..

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం
# ఎందుకు?

- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్రప్రభుత్వం తీరుపై బండి సంజయ్ ఆగ్రహం



హైదరాబాద్,డిసెంబరు27 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు

మిగతా 2లో..

# సంపాదకీయం

## హిందువులు లక్ష్యంగా బంగ్లాలో దాడులు !

బంగ్లాదేశ్‌లో అల్లర్లు భారత్‌ను రెచ్చగొట్టేలా సాగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే యూనస్ తాత్కాలిక నేతగా పగ్గాలు చేపట్టిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయి. హసీనాను పదవీచ్యుతి చేసిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే వందలమందిని హతమార్చారు. హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న నేపథ్యంలో కావాలనే అక్కడి మైనార్టీ హిందువులపై దాడులు విపరీతం అయ్యాయి. రాజకీయ హింసలో భాగంగా వీటిని చూపే ప్రయత్నం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయితే గత ఏడాదిగా అక్కడ జరుగుతున్న అల్లర్లు కేవలం హిందువులను ఊచకోత కోసేవిగా ఉన్నాయి. పనిగట్టుకుని మూకలు రెచ్చిపోతున్నా, తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇద్దరు హిందువులను హతమర్చారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై భారతదేశంలో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవు తున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారు. గాజాలో జరిగిన పరిణామాలను అయ్యో పాపం అనుకున్న భారతీయులు, పొరుగు దేశం బంగ్లదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మౌనం వీడాలంటూ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆ దేశం రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. అక్కడ ఇటీవల హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. తొలుత దీపుచంద్ర దాస్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టి చంపి, అతని మృతదేహానికి నిప్పంటించిన ఘటన మురువకముందే తాజాగా మరో వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన జరిగింది. అమృత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి రాజ్‌బరిలోని పంగ్సా ఉప జిల్లాలో హత్యకు గురయ్యాడు. సామ్రాట్ హత్య ఏ విధంగానూ మతపరమైనది కాదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇది కేవలం హత్యను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నం తప్ప మరోటి కాదు. అయితే హిందువులపై జరుగుతున్న వరుస దాడులపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీ కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఇటీవల జరిగిన వరుస సంఘటనలను ఆందోళన కలిగించేవిగా అభివర్ణించింది. హిందువులపై ఇలాంటి హింసను విస్మరించలేమని భారత్ హెచ్చరించింది. సరిహద్దు వెంబడి జరుగుతున్న పరిణామాలను న్యూఢిల్లీ తీవ్రంగా పరిగణించిందని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. హిందువులపై జరుగుతున్న హింసను విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. బాధ్యులను గుర్తించి శిక్షిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాల గురించి ప్రపంచమంతా గమనిస్తోంది. వాటిని నిశితంగా గమనిస్తున్నట్లు భారత్ కూడా పేర్కొంది. శాంతిభద్రతల పరిస్థితి విషయానికొస్తే అక్కడ ఏం జరుగుతుందో ఎప్పటి కప్పుడు భారత్ తెలియజేస్తున్నది. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే విషయమని జైస్వాల్ అన్నారు. మైమెన్‌సింగ్‌లో ఇటీవల జరిగిన హిందూ యువకుడి దారుణ హత్యను ఖండిస్తున్నామని అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ కబ్జాలతో సహా మైనారిటీలపై 2,900 కంటే ఎక్కువ హింసాత్మక సంఘటనలు జరిగినట్లు స్వతంత్ర వర్గాలు నమోదు చేశాయి. ఈ సంఘటనలను కేవలం రాజకీయ హింసగా తోసిపుచ్చలేమని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపిన నేపథ్యంలో భారత్ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే ప్రపంచవ్యాప్తంగా నిరసలు వస్తున్నా బంగ్లాదేశ్‌లో ముస్లిమేతరులు సహా పలువురి మీద జరుగుతున్న దాడులపై ప్రకంపనలు ఆగడం లేదు. విప్లవవాద నాయకుడు షరీఫ్ ఒస్మాన్ హాడీ హత్యను నిరసిస్తూ అతని మద్దతుదారులు శుక్రవారం ఢాకాలోని కీలక కూడలిని దిగ్బంధం చేశారు. న్యాయం చేయాలని నినదిస్తూ బైఠాయించడంతో ట్రాఫిక్ గంటలతరబడి నిలిచిపోయింది. ఢాకా విశ్వవిద్యాలయ మసీదు నుంచి షాబాగ్ వరకు ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. హాడీ హత్యానంతరం చెలరేగిన అల్లర్లు, విధ్వంసకాండలో హిందూ కార్మికుడు దీపూ చంద్రదాస్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరోవైపు.. బ్రిటన్‌లోని ప్రవాసం వీడి 17 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరుకున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిఖ్ రహ్మాన్ తన తండ్రి, బంగ్లా మాజీ అధ్యక్షుడు జియాఉర్ రహ్మాన్ సమాధిని సందర్శించి నివాళులర్పించారు. 19 ఏళ్ల తర్వాత ఈ సమాధి వద్దకు రాగలగడంపై ఉద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ లపై దాడుల్ని కేంద్ర మాజీమంత్రి మీనాక్షీ లేఖి ఖండించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో ఇంకా కొందరు నేతలు మొగల్ చక్రవర్తి బాబర్ మాదిరి ఆలోచనాధోరణితో ఉన్నారని విమర్శించారు. అందుకే ఆ రెండు దేశాల్లో హత్యలు జరుగుతున్నాయన్నారు. భారత్‌ను రెచ్చగొట్టాలనేదే వారి ఉద్దేశమని ఆరోపించారు. దండెత్తి వచ్చేవారిపై సహృదయత చూపాల్సిన అవసరం లేదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల్ని భారత్ ఖండించింది. కిరాతకమైన దాడిలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేసింది. తాత్కాలిక ప్రభుత్వం వచ్చాక దాదాపు 2,900 హింసాత్మక ఘటనలు మైనారిటీలపై జరిగాయని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. వీటిని రాజకీయ హింసగా కొట్టిపారేయ లేమంది. పశ్చిమబెంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి కోల్‌కతాలో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో సీనియర్ అధికారులను కలిశారు. హిందూ మైనారిటీలపై దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐదులక్షల మంది సన్యాసులతో వచ్చి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లోని రెండుకోట్ల మంది హిందువుల్ని పదేపదే లక్ష్యంగా చేసుకుంటుంటే భారత్‌లోని వందకోట్ల మంది హిందువులు మౌన ప్రేక్షకులుగా కూర్చొంటారా అని ప్రశ్నించారు. మొత్తంగా బంగ్లను ఇలాగే వదిలేస్తే దారుణాలు పెరుగుతాయని గుర్తించాలి.

డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం

# ఎందుకు?



మొదటిపేజీ తరువాయి..

బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెడ్లర్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

పంచాయితీ ఎన్నికలు

# క్వార్టర్ మాత్రమే

మొదటిపేజీ తరువాయి..

మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు. 'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్‌లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టింది కేసీఆర్. అందుకే మల్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు. గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని కేటీఆర్ అన్నారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు.

మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళ్లు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేడు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు. ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుద్ధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను కోరుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడు తున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలని, మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని కేటీఆర్ విమర్శించారు. అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్‌రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేడని ఎద్దేవా చేశారు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా-ఇ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్‌రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు. 'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ.15 వేల రైతుబంధు ఏమైందంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ.4 వేలు అంటివి, కోడలికి రూ.2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు. పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. ఇకపోతే ఇటీవల కేసీఆర్ ప్రెస్‌మీట్ పెట్టంగనే రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడటంపై మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి నువ్వు ఒక్క భాషల తిడితే.. నేను మూడు భాషలల్ల తిడుత అని హెచ్చరించారు. ÷ళిసీఆర్ ప్రెస్ మీట్‌ల కనబడంగనే కొంతమందికి అజీర్తి అయితున్నది. ఇష్టమొచ్చినట్లు మొరుగుతున్నరు. రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిని, రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన నాయకుడిని పట్టుకుని ఎట్లబడితె అట్ల అంటున్నరు. ఓసారి కాలు విరిగింది అని సంతోషపడ్డరు. ఓసారేమో ఆయన సచ్చిపోవాలె అని శాపనార్థాలు పెట్టింద్రు. ఇది మంచి పద్ధతేనా..? మాకు రావా మాటలు..? మాకు రావా బూతులు..?' అని కేటీఆర్ మండిపడ్డారు. 'రేవంత్‌రెడ్డీ.. నీకు నేను ఒక్కటే చెబుతున్నా. నీకు ఒక్క భాష మాత్రమే వచ్చు. నాకు మూడు భాషలు వచ్చు. నువ్వు తిట్టాలనుకుంటే ఒక్కటే భాషల తిడుతవ్. నేను తలుచుకుంటే నిన్ను మూడు భాషలల్ల తిడుత ఏమనుకుంటున్నవో అని హెచ్చరించారు.. ఇక్కడున్న మా అక్కలను, అన్నలను అడిగి గోర్మాటి భాషల కూడా తిడుత. లంబాడ సోదరుల భాష నేర్చుకుని అండ్ల గూడా తిడుత అన్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా కొట్లాడింద్రని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. పెద్ద నేతలమని చెప్పుకునే కడియం శ్రీహరి లాంటివాళ్లు పార్టీ మారినా.. కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శ్రమించారని అన్నారు. మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మహబూబాబాద్‌లో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు.

'బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు, మహబూబాబాద్‌కు ఎంత మేలు జరిగిందో ఒక్కసారి ఆలోచించండి. ఒకటిగాదు, రెండుగాదు ఏకంగా 3,400 తండాలను గ్రామపంచాయితీలు చేసిన నాయకుడు ఎవరు..? కేసీఆర్. గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచింది ఎవరు..? కేసీఆర్. తండాలను గ్రామపంచాయితీలు చేయడం మాత్రమే గాదు, ఇయ్యాల ప్రతి తండాలో ఒక నీళ్ల ట్యాంకర్ ఉన్నది, ఒక ట్రాక్టర్ ఉన్నది, ఒక దంపింగ్ యార్డు ఉన్నది, ఒక వైకుంఠదామం ఉన్నది, ఒక నర్సరీ ఉన్నది, ప్రతి ఇంటి ముంగిట ఒక నల్లా ఉన్నది. ఇవన్నీ చేసింది ఎవరు..? కేసీఆర్' అని కేటీఆర్ చెప్పారు. 'ఒకప్పుడు ఏ పల్లెకుపోయినా నీళ్ల కోసం తిప్పలు ఉండె. తాగునీళ్ల కోసం మహిళలు కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుండె. మాకు నీళ్లు కావాలె అని నేతలకు బిందెలు అడ్డం బెట్టి గడబిడ జేస్తుంటే. ఇయ్యాళ్ల ఆ పరిస్థితి ఉందా తెలంగాణలో. లేదు. దేశంలోనే బ్రహ్మాండమైన గ్రామ పంచాయతీలు ఎక్కడ ఉన్నయంటే తెలంగాణలోనే. మరి వాటిని తయారు చేసింది ఎవరంటే కేసీఆరే. బీఆర్ఎస్ హయాంలో దయన్న (ఎర్రబెల్లి దయాకర్) పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా, నేను మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసినం.

## గంజాయి సాగుకు హిమాచల్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

చేస్తూ 'గ్రీన్ టు గోల్డ్' అనే కొత్త విధానాన్ని ప్రారంభించింది. ఈ కార్యాచరణ ద్వారా 2027 నాటికి రాష్ట్రాన్ని ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. దశాబ్దాలుగా కులు, మండీ, చంబా లోయల్లో అక్రమ మాదకద్రవ్యంగా పేరొందిన గంజాయి మొక్కను, ఇకపై పారిశ్రామిక సంపదగా మార్చనున్నారు. ఈ విధానంలో భాగంగా, మత్తు కలిగించని విధంగా 0.3 శాతం కంటే తక్కువ టెట్రాహైడ్రోకెనబినాల్ (%ఎజ%) ఉన్న గంజాయి మొక్కలనే సాగు చేసేందుకు అనుమతిస్తారు. దీన్ని నొప్పి నివారిణి గానూ, కణజాల వాపు తగ్గించడానికి విరివిగా ఉపయోగిస్తారు. తాజాగా టెక్స్‌టైల్స్, బయో-ప్లాస్టిక్స్, ఔషధాలు, కాస్మెటిక్స్, బయో ఫ్యూయల్ వంటి అనేక పరిశ్రమల్లో వినియోగించనున్నారు. ఈ నిరDయం వల్ల రాష్ట్రానికి ఏటా రూ. 1,000 కోట్ల నుంచి రూ. 2,000 కోట్ల వరకు అదనపు ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ముఖ్యంగా వన్యప్రాణులు, కోతుల బెడదతో సంప్రదాయ పంటలు పండించలేక నష్టపోతున్న రైతులకు పారిశ్రామిక గంజాయి సాగు ఒక గొప్ప ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి సుఖు తెలిపారు. దీనికి నీటి వినియోగం కూడా తక్కువని, వాతావరణ మార్పులను సైతం తట్టుకుంటుందని ఆయన వివరించారు. ఈ విధానం అమలు కోసం ప్రభుత్వం ఇప్పటికే ఒక పైలట్ ప్రాజెక్టును సిద్ధం చేసింది. రెవెన్యూ మంత్రి జగత్ సింగ్ నేగి నేతృత్వంలోని కమిటీ ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి విధానాలను అధ్యయనం చేసిన తర్వాతే ప్రభుత్వం ఈ నిరDయం తీసుకుంది. ఈ చొరవతో హిమాచల్ ప్రదేశ్‌ను 'హెంప్-హబ్'గా తీర్చిదిద్ది, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## భారీగా పెరిగిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి..

రూ.2.50 లక్షలకు చేరింది. నెల రోజుల్లోనే దాదాపు రూ.80 వేలు పెరగడం గమనార్హం. 10 గ్రాముల బంగారం 24 క్యారెట్ల ధర రూ.1.43 లక్షలు, 22 క్యారెట్ల ధర రూ.1.31 లక్షలుగా ఉంది. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కంటే తగ్గిన నేపథ్యంలో, తదుపరి సమీక్షలోనూ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధిస్తుందనే అంచనాలు పెరిగాయి. ఆర్థిక అనిశ్చితులు తొలగకపోవడంతో, సుస్థిరమనే భావనతో విలువైన బంగారం, వెండి పైకి పెట్టుబడులు తరలివస్తూనే ఉన్నాయి. గిరాకీకి తగ్గట్లు వెండి సరఫరా లేదని, అందువల్ల ధరలు పెరుగుతాయనే అంచనాలను దృష్టిలోపెట్టుకొని ఎక్కువమంది వెండిపై పెట్టుబడులు పెడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక ఈ ఏడాది ఇప్పటికే పుత్తడి ధర దాదాపు 70 శాతానికి పైగా ఎగబాకింది. 1979 తర్వాత ఇదే అతిపెద్ద వార్షిక లాభమని నిపుణులు చెబుతున్నారు. 2026 ప్రారంభంలోనూ ఈ లోహాల ధరల పరుగు కొనసాగొచ్చని అంచనా వేశారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి.

## ఆరుసార్లు గెలిచా..

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మళ్లీ గెలిపించాలా.. ఓడించాలా? అనేది ప్రజలే నిరDయించుకుంటారని చెప్పారు. రేవంత్ రెడ్డి గెలుపోటముల విషయం తర్వాత చూడొచ్చు ముందు మీ తప్పులను గుర్తించి సరిదిద్దుకోవాలని కేటీఆర్ కు హితవు పలికారు. ముఖ్యమంత్రి స్థానానికి గౌరవం ఇవ్వకుండా రేవంత్ రెడ్డిని ఏకవచనంతో సంబోధిస్తూ బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేశారని దానం గుర్తుచేశారు. స్థాయిని మరిచి పరుష పదాలతో విమర్శలు చేసినపుడు అదేస్థాయిలో ప్రతివిమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా, ఇద్దరు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ చేసిన ఆరోపణలపైనా దానం నాగేందర్ స్పందించారు. అవినీతికి పాల్పడుతున్నది కేంద్ర మంత్రులా? లేక రాష్ట్ర మంత్రులా? అన్నది చెప్పాలన్నారు. ఆరోపణలు చేయడం మాని హోంశాఖ సహాయ మంత్రిగా సదరు మంత్రులపై విచారణ జరిపించాలని బండి సంజయ్ ను ఆయన డిమాండ్ చేశారు.

## ఉక్రెయిన్‌పై రష్యా భారీ క్షిపణి, డ్రోన్ దాడులు



మొదటిపేజీ తరువాయి..

గ్రామాల్లో కూడా చీకట్లు అలుముకున్నాయి. ఈ దాడిని ధ్రువీకరించిన కీవ్ మేయర్ విటాలి క్లిచ్కో, టెలిగ్రామ్‌లో స్పందించారు. "రాజధానిలో పేలుళ్లు జరుగుతున్నాయి. గగనతల రక్షణ దళాలు పనిచేస్తున్నాయి. ప్రజలందరూ షెల్టర్లలో ఉండాలి" అంటూ ఆయన ప్రజలను అప్రమత్తం చేశారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ వైమానిక దళం వరుస హెచ్చరికలు జారీ చేసింది. కీవ్ నగరంపై నేరుగా డ్రోన్లు సంచరిస్తున్నాయని, అలాగే వెలికా డైమెర్కా, పెరేయస్లావ్ ప్రాంతాల సమీపంలో డ్రోన్ల కదలికలు ఉన్నాయని తెలిపింది. చెర్నిహివ్ ప్రాంతం నుంచి కూడా డ్రోన్లు కీవ్ వైపు వస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. "కీవ్ ప్రజలారా తక్షణమే ఆశ్రయ కేంద్రాల్లోకి వెళ్లండి. నగరంపై డ్రోన్ దాడి కొనసాగుతోంది" అని వైమానిక దళం హెచ్చరించింది. ఈ దాడి నేపథ్యంలో ఉక్రెయిన్‌లో భద్రతా పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఇదంతా జరుగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఫ్లోరిడాలో ఆదివారం జరగనున్న ఈ సమావేశం శాంతి చర్చలకు కీలకమవుతుందని ఉక్రెయిన్ ఆశిస్తోంది. జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ, ఈ భేటీ యుద్ధానికి ముగింపు దిశగా చర్చలను ముందుకు తీసుకెళ్లవచ్చని తెలిపారు. అయితే తక్షణమే ఒప్పందం కుదిరే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఉక్రెయిన్%-- %అమెరికా సంయుక్తంగా రూపొందించిన 20 పాయింట్ల శాంతి ప్రణాళిక 90 శాతం సిద్ధమైందని, మిగిలిన అంశాలపై చర్చ జరగనుందని చెప్పారు. యుద్ధం ముగిసిన తర్వాత ఉక్రెయిన్‌కు దీర్ఘకాల భద్రతా హామీలు ఎలా కల్పించాలన్నదానిపై కూడా చర్చ ఉంటుందని పేర్కొన్నారు. ఇదే సమయంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. "నా ఆమోదం లేకుండా ఎలాంటి శాంతి ఒప్పందం ఉండదు. అతని దగ్గర ఏముందో చూద్దాం" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మరోవైపు, రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తమ దాడులను సమర్థించుకుంది. ఉక్రెయిన్ తమ దేశంలో పౌర లక్ష్యాలపై దాడులు చేస్తోందని ఆరోపించింది. దానికి ప్రతిస్పందనగానే ఉక్రెయిన్‌పై భారీ దాడులు చేపట్టామని తెలిపింది. జపోరిజ్జియా ప్రాంతంలో ఉన్న కోసోవ్‌త్సేవో గ్రామాన్ని తమ దళాలు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. గత వారం రోజులలో ఒక భారీ దాడితో పాటు ఐదు సమూహ దాడులు నిర్వహించినట్లు వెల్లడించింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మధ్య కీలక భేటీకి రంగం సిద్ధమవుతోంది. నేడు ఆదివారం ఫ్లోరిడాలో ఇద్దరూ సమావేశం కానున్న నేపథ్యంలో, ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి సంబంధించిన శాంతి ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఉక్రెయిన్- రష్యా మధ్య కుదిరే ఏ శాంతి ఒప్పందమైనా తన ఆమోదం తప్పనిసరి అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "నా అనుమతి లేకుండా జెలెన్‌స్కీకి ఏదీ ఉండదు. ఏం తీసుకువస్తాడో చూద్దాం" అని వ్యాఖ్యానించారు. దాదాపు నాలుగేళ్లుగా కొనసాగుతున్న రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే ఉద్దేశంతో జెలెన్‌స్కీ కొత్తగా 20 అంశాలతో కూడిన శాంతి ప్రణాళికను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ ప్రణాళికను ఫ్లోరిడా భేటీలో ట్రంప్ ముందుంచనున్నట్లు ఉక్రెయిన్ వర్గాలు వెల్లడించాయి. జెలెన్‌స్కీ ఇప్పటికే ఈ శాంతి ప్రతిపాదన దాదాపు 90 శాతం పూర్తయ్యిందని చెప్పారు. అమెరికా, ఉక్రెయిన్ అధికారులు కలిసి రూపొందించిన ఈ ప్రతిపాదనలో రష్యా- ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఒక డీమిలిటరైజ్డ్ జోన్ ఏర్పాటు చేయడం, అలాగే ఉక్రెయిన్‌కు అమెరికా నుంచి భద్రతా హామీలపై చర్చలు జరపడం వంటి అంశాలు ఉన్నట్లు పొలిటికో నివేదించింది. ఈ భేటీపై ట్రంప్ కూడా సానుకూలంగా స్పందించారు. "జెలెన్‌స్కీతో సమావేశం బాగానే జరుగుతుందని భావిస్తున్నాను. అలాగే పుతిన్‌తో కూడా సానుకూలంగా చర్చలు సాగుతాయని అనుకుంటున్నాను. త్వరలోనే రష్యా అధ్యక్షుడితో మాట్లాడాలని ఉంది" అని ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు తీసుకురావడంలో తాను కీలక పాత్ర పోషించగలననే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలకు ముందు రోజు జెలెన్‌స్కీ, ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్‌లతో భేటీ అయ్యారు. ఆ సమావేశం అనంతరం జెలెన్‌స్కీ దానిని మంచి సంభాషణగా అభివరిDంచారు. ఈ చర్చలే ట్రంప్‌తో జరిగే కీలక భేటీకి పునాది వేశాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, అదే సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కూడా ట్రంప్‌ను కలిసేందుకు అమెరికా రానున్నట్లు ట్రంప్ ధ్రువీకరించారు. "జెలెన్‌స్కీ వస్తున్నారు, బీబీ (నెతన్యాహూ) కూడా వస్తున్నారు. అందరూ వస్తున్నారు. వాళ్లు మళ్లీ మా దేశాన్ని గౌరవిస్తున్నారు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ అధికారుల సమాచారం ప్రకారం, ట్రంప్- జెలెన్‌స్కీ భేటీ కేవలం భద్రతా హామీలకే పరిమితం కాదని తెలుస్తోంది. జపోరిజ్జియా అణు విద్యుత్ కేంద్రం భవిష్యత్తు నిర్వహణ, తూర్పు ఉక్రెయిన్‌లోని డోన్బాస్ ప్రాంతంపై నియంత్రణ వంటి కీలక అంశాలు కూడా చర్చకు రానున్నాయి. డోన్బాస్ ప్రాంతాన్ని రష్యా తమదిగా ప్రకటించుకుంటున్న నేపథ్యంలో ఈ అంశం అత్యంత సున్నితంగా మారింది. ఈ భేటీపై జెలెన్‌స్కీ కూడా స్పందించారు. ఈ సమావేశం శాంతి చర్చలను ముందుకు నడిపించవచ్చని, అయితే తక్షణమే పెద్ద బ్రేక్‌థ్రూ ఆశించకూడదని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఎంతవరకు సాధ్యమో పరిష్కరించడంపైనే ఇరు పక్షాలు దృష్టి పెట్టనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే యుద్ధం అనంతరం ఉక్రెయిన్ భద్రత, స్థిరత్వాన్ని కాపాడేందుకు అంతర్జాతీయ భాగస్వాములు ఎలా సహకరించగలరో ట్రంప్‌తో చర్చించనున్నట్లు వెల్లడించారు. ఇటీవల ఎక్స్ (ట్విట్టర్)లో చేసిన పోస్టులో జెలెన్‌స్కీ, "అత్యున్నత స్థాయిలో సమావేశానికి అంగీకారం కుదిరింది.

**CHANGE OF NAME**

I, **CHINTHAM SANTENNA**, formerly known as **CHINTHAL SANTI**, resident of H.No. 5-209, near water tank of village BOATH, mandal Boath District Adilabad, do hereby declare that I have changed my name from CHINTHAL SANTI to CHINTHAM SANTENNA for all purposes. Henceforth, I shall be known and called by my new name CHINTHAM SANTENNA for all official and personal records.

# సింగరేణి సంస్థలోని మెడికల్ బోర్డుకి మళ్లీ పిలిచి అని ఫిట్ చేయాలి

- ఆ కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వాలి - మాజీ మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్
- డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు కు వినతి పత్రం
- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేయడం జరిగింది



**మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణిలో 24, 25 నవంబర్, 2025 తేదీల్లో జరిగిన మెడికల్ బోర్డుకు హాజరు అయిన వివిధ రోగాలతో బాధలు పడుతున్న కార్మికులను మళ్లీ మెడికల్ బోర్డుకి పిలిచి అని ఫిట్ చేసి వారి డిపెండెంట్‌లకు ఉద్యోగాలు ఇవ్వాలని మాజీ మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్‌లు డిమాండ్ చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో మాజీ మంత్రులు, సంఘం నాయకులు శనివారం సింగరేణి భవన్ కు వెళ్లి డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కు అలాంటి కార్మికుల ఇబ్బందులను వివరించారు. 24, 25 నవంబర్, 2025 తేదిల్లో జరిగిన మెడికల్ బోర్డులో ఎన్నో ఇబ్బందులతో ఉన్న కార్మికులను అన్‌ఫిట్ చేయక డ్యూటీ కి ఫిట్ చేసినందున అందులో 13 మందిని తీసుకొని మాజీ మంత్రులు హరీష్ రావు కొప్పుల ఈశ్వర్ ల తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ సెక్రటరీలు పెద్ది అన్వేష్ రత్నం అవినాష్ రెడ్డి, బడికిల సమ్మయ్యల ఆధ్వర్యంలో కలిసి వారి సమస్యలు తెలిపి వారికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. అందులో ఒక కాలు లేని వారు, కళ్ళు సరిగా కనబడని వారు, బైపాస సర్జరీలు చేసిన వారు, కిడ్నీలు ఫెయిల్ అయి మూత్రం బ్యాగులు పట్టుకొని తిరిగేవారు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వారు, పక్షవాతం వచ్చిన వారు ఉన్నారు. ఇన్ని ఇబ్బందులు ఉన్నా కార్మికులనందరిని సింగరేణి భవన్‌కు తీసుకెళ్ళి ఆ కార్మికుల పరిస్థితిని డైరెక్టర్ (పా)కు



తెలియజేశారు. తప్పనిసరిగా వారిని మెడికల్ బోర్డుకి మళ్లీ పిలిచి అని ఫిట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ పేషెంట్లు, స్టెంట్లు వేసిన వారు కూడా పాల్గొన్నారు.

# యువతి యువకులు శారీర దృడత్వం కలిగి ఉండడం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయి

బిజెపి గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరీశెట్టి రాజుకుమార్



**మంచిర్యాల, 27, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** యువతి యువకులు శారీర దృడత్వం కలిగి ఉండడం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయని బిజెపి గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరీశెట్టి రాజుకుమార్ అన్నారు. అటల్ బీహార్ వాజ్పాయ్ జయంతిని పురస్కరించుకొని రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని కాలేజీ గ్రౌండ్లో నిర్వహిస్తున్న అటల్ బీహార్ వాజ్పేయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సెకండ్ లీగ్ ను బిజెపి గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరీశెట్టి రాజుకుమార్ టాస్ వేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమీరిశెట్టి రాజుకుమార్ మాట్లాడుతూ, రఘునాథ్ వెరబెల్లి వారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా క్రీడలను ప్రోత్సహిస్తూ ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారన్నారు. కేవలం క్రీడలే కాకుండా రఘునాథ్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు బ్యాగ్స్ మరియు నోటుబుక్స్ అందించి వారికి తోడ్పాటు అందించారని, కొన్ని పాఠశాలలో విద్యార్థులకు లాప్టాప్స్ కూడా అందించి వారు ఉన్నతమైనటువంటి విద్యను అభ్యసించాలని ఉద్దేశంతో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా కాంపిటీటివ్ ఎగ్జామ్స్, పోలీస్ శాఖలో ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న యువతి, యువకులకు శిక్షణను ఇప్పించి వారికి కావాల్సిన మెటీరియల్‌ను కూడా అందించడం జరిగిందన్నారు. గతంలో కరోనా సమయంలో కోవిడ్ వచ్చిన పేషెంట్లకు ఇంటి వద్దకు వెళ్లి ఉచితంగా వారికి మెడికల్ కిట్ అందించి డాక్టర్ కన్సల్టేషన్ ఇప్పించిన సేవాగుణం కలిగిన వ్యక్తి వెరబెల్లీ రఘునాథ్ అన్నారు. వరదల సమయంలో మంచిర్యాల ప్రాంతం మునిగిపోతే వారికి నిత్యవసర సరుకులు అందించి వారు ఇల్లు కట్టుకోవడానికి తనవంతుగా సహాయం అందించి పేదల పక్షపాతిగా సేవా గుణం కలిగిన వ్యక్తిగా ఆయన నిలిచారన్నారు. నేడు క్రీడల్లో పాల్గొంటున్న యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని క్రీడల్లో మరింత రాణించి ఉన్నతమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జయరాం రావు, స్వామి రెడ్డి, రమణారావు, రాకేష్ రెయిన్వా, రెడ్డి మల్ల అశోక్, చిరంజీవి, రాజబాబు, కుమారస్వామి, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు, పిసిపి ఏంటి యాక్టివ్ పైన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం

**మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** లింగ నిర్ధారణ పరీక్షలు పిసిపి ఏంటి యాక్టివ్ పైన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం శనివారం చైర్పర్సన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లాలో పిసిపిఎన్‌డిటి యాక్ట్ ప్రకారంగా 53 స్కాన్ కేంద్రములు పనిచేస్తున్నాయని, ఇందులో నాలుగు ప్రభుత్వ పరంగా 49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు రేడియాలిస్టులు సూపర్ స్పెషలిస్టులు ద్వారా నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని తెలిపారు .ఇందులో భాగంగా జిల్లా అడ్వసరీ కమిటీ సభ్యులతో లింగ నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ కేంద్రంలో పైన సమీక్ష నిర్వహించడం జరిగినది. ఈ సమీక్షలో చాలా విషయాల పైన అడ్వైజరీ కమిటీ మెంబర్లతో సూచనలు తీసుకుని, చర్యల కోసం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరము చేస్తున్న వైద్యుడి వివరాలను ద్వారా నమోదయి ఉండాలి, అదేవిధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యలు వివరాలను ఫ్లెక్సీ ద్వారా, పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలి, లింగ నిర్ధారణ చేయబడదు చెప్పబడదు అడిగిన వారికి చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టబడునని అని వివరాలను ఉంచాలన్నారు. అదేవిధంగా వివరాలను దగ్గర ఉంచుకోవాలి స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కూర్చుండడానికి మరియు త్రాగునీరు సౌకర్యము కల్పించాలి అదేవిధంగా వైద్యుడి వివరాలను గోడపై అతికించాలి తీసుకుంటున్న రూపాయలు ఫీజు వి





వివరాలను గోడపై అతికించాలన్నారు. అదేవిధంగా గర్భవతుల స్కానింగ్ వివరాలను ఫార్మ్ ఆఫ్‌లో నమోదు చేయాలని, అదేవిధంగా స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి సంతకం తీసుకోవాలి ప్రైవేట్ ఆస్పత్రులు ప్రైవేట్ ఆసుపత్రులు స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు తల్లులకు ఇంటి వారికి అవగాహన కలిగించాలని, కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పోస్టర్లు, కరపత్రాలు, లోకల్ ఛానల్ ద్వారా అవగాహన కలిగించాలని నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా భర్త రూట్ హాస్పిటల్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్‌ను అప్లోడ్ చేయడం జరిగింది. ఇంకా పిసిపి ఏంటి పోర్టల్‌లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు సూచనలు ఆదేశాలు చేశారు. జిల్లాలో గర్భవతులకు చేసే స్కానింగ్ లే కాకుండా సూపర్ స్పెషాలిటీ వైద్యులు చేస్తున్న వారి స్కానింగ్ వివరాలను కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. ఈ సమీక్షలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ, సభ్యులు డిపిఆర్‌ఓ కృష్ణమూర్తి హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్జీవో డాక్టర్ చుంచు రాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ నలుమాసు శ్రీదేవి, ఎన్జీవోలు ఆసుపత్రి గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజీషియన్లు, డిపిఓ ప్రశాంతి, సిహెచ్‌ఓలు వెంకటేశ్వర్లు, దిశా కోఆర్డినేటర్ రమేష్, సుమన్ సీనియర్ అసిస్టెంట్ హారిక, డిపిహెచ్ఎన్ పద్మ, వసుమతి మార్తా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ కమిటీ సమీక్ష సమావేశం లో కరపత్రములను విడుదల చేశారు.

# ఆదివాసులు చదువుపై దృష్టి సారించాలి

- రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, కల్చర్,ఆర్కియా లజీ శాఖామంత్రి జూపల్లి కృ ష్ణారావు
- పోలీసు మీకోసం లో భాగంగా 1000 దుప్పట్లను ఆదివాసీల కు పంపిణీ
- యువత క్రీడారంగంలో అభివృ ద్ధి చెందాలని 50 వాలీబాల్ కిట్స్ పంపిణీ
- అన్ని రకాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అంది స్తానని హామీ
- టూరిజం శాఖ తరపున 30 బ స్సులలో హైదరాబాద్ కు ఆది వాసీలకు విహారయాత్ర హామీ
- అగర్వాల్ సేవా ట్రస్ట్ ద్వారా సమకూరిన 1000 దుప్పట్లు
- గంజాయి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచన







**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 27,( ప్రజా జ్యోతి) :** చలికాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ఆదివాసి ప్రజలకు దుప్పట్లను అందజేసి న ప్రముఖులు, ఆదివాసీల అ భివృద్ధికి పూర్తి సహాయ సహ కారాలు అందజేస్తానని ఆది లాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలియ జేశారు. శనివారం స్థానిక ఉ ట్నూరు మండలం కుమ్మరి కుంట గ్రామంలో జిల్లా పోలీసు ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమం లో జిల్లా ఇన్చార్జి మంత్రి పాల్గొన్నారు.

మొదటగా గ్రామ ప్రజలు ఆదివాసి సాంస్కృతి, సాం ప్ర దాయాలతో డప్పు వాయి ద్యాల నడుమ ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎ మ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మా ట్లాడుతూ చదువుపై దృష్టి సా రించాలని, వయసుతో సంబం ధం లేకుండా ప్రతి ఒక్కరూ అక్షర జ్ఞానాన్ని సంపాదించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి రాయడం నేర్చుకోవాలని, సంవత్సరంలోపు సంతకాన్ని నేర్చుకోవాలని, తనకి తగ్గ పుస్తకాలు పెన్నులు సామాగ్రిని ఉచితంగా అందజే స్తానని తెలిపారు. అదేవిధంగా టూరిజం శాఖ తరపున ఆది వాసీలు ప్రతి ఒక్కరికి 30 బ స్సులలో హైదరాబాద్ విహార యాత్రకు తీసుకువెళ్తానని, ఆ ధునిక సమాజం అభివృద్ధి చెం దిన వారి స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఎదగాలని ఆకాం క్షించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు హైదరాబా దులోని ప్రముఖ స్థలాలను, విమానాశ్రయాన్ని ఆదివాసీలను విహారయాత్రకు తీసుకు వెళ్తానని అన్నారు. అదేవిధంగా 50 లక్షలతో ఆదివాసి అభివృ ద్ధికి దుప్పట్లకు, స్పోర్ట్స్ కిట్స్, ఆదివాసి సంస్కృతి సంప్రదా యాలకు సంబంధించిన దు స్తులను కొనుగోలు చేసి అంద జేస్తానని హామీ ఇచ్చారు.

ఆది వాసి గిరిజనుల ఇళ్లు లేని గ్రా మాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం, పూర్తిస్థాయిలో కరెంటు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లా డుతూ అరులందరికీ ఇందిర మ్మ ఇల్లు అందజేస్తానని, భూ సమస్యలను ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో పరిష్కరి స్తామని, రోడ్డు సౌకర్యం ప్రతి గ్రామానికి అందజేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సంస్కృతికి సంప్రదా యాలను కొనసాగిస్తూ అభి వృద్ధిని సాధించాలని, మూఢ నమ్మకాలను విశ్వసించవద్దని, ఎలాంటి వైద్య సహాయానికైనా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని తెలిపారు. గం జాయి, మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని, గంజా యి లాంటి వాటిని పండించ డం, వ్యాపారం చేయడం, సే వించడం, అమ్మకం లాంటివి చట్ట వ్యతిరేక పనులని వాటికి దూరంగా ఉండాలని తెలిపా రు.ఈ కార్యక్రమంలో దుప్పట్లను గత ఏడు సంవత్సరాలుగా అందజేస్తున్న అగ్రవాల్ ట్రస్ట్ సభ్యులు రాజేష్ అగర్వాల్, మహావీర్, దినేష్ గుప్తా,గోపాల్ అగర్వాల్, ఉదయ్ రాజ్, గౌరవ్ అగర్వాల్, నాయకులు తది తరులు, సభ్యులు పాల్గొన్నారు.

## కౌటాల మండలం కేంద్రంలో కూరగాయల మార్కెట్ స్థలము కేటాయించాలి

సర్పంచుకు,వినతి పత్రంఅందజేత...మహిళలు





**చింతలమానేపల్లి:డిసెంబర్ 27,(ప్రజాజ్యోతి). ప్రతినిధి :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలకేంద్రంలో నిత్యావసర వస్తువులు, కూరగాయలు అమ్ముటకు స్థలము లేక ప్రధాన రహదారి ఇరువైపులా కూరగాయలు పెట్టుకొని అమ్ముకుంటు, జీవనోపాధి గడుపుచున్నాము. కూరగాయలు అమ్ముటకు స్థలము లేక ఇబ్బందులు పడుతున్నామని, కూరగాయలు చెడిపోతున్నాసని, కౌటాల నూతన కొలువుదిరిన సర్పంచ్ నక్క, శంకర్‌కు కూరగాయలు అమ్ముకోను మహిళలు కూరగాయలు అమ్ముటకు స్థలము కేటాయించాలని వినతి పత్రం అందించారు. ఇట్టి విషయం పై సర్పంచ్ సానుకూలంగా స్పందించి త్వరలో అధికారుల దృష్టికిసమస్య తెలియ పరిచి కూరగాయల మార్కెట్‌కు స్థలము కేటాయిస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కూరగాయల మార్కెట్ స్థలము కేటాయించి, జీవనోపాధికల్పించి ఆదు కోవాలని వేడుకొంటున్నారు. ఈ కార్యసక్రమంలో కూరగాయలు పలు గ్రామాలనుండి తెచ్చి అమ్ముకొంటున్న మహిళలు (బారే, కులస్తులు) తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సిఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో కామన్ పెల్లి నూతన పాలకవర్గానికి సన్మానం



**జన్నారం, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మగ్గిడి ప్రణవ్ కుమార్ ఆధ్వర్యంలో కామన్ పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మగ్గిడి ప్రణవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ జన్నారం మండల చరిత్రలోనే మూడు సార్లు సర్పంచ్‌గా గెలిచిన ఏకైక వ్యక్తిగా పేరం శ్రీనివాస్ నిలిచారని,నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సేవకు పాటుపడేవారినే ప్రజలు ఆశీర్వదించి ఎన్నుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పంచ్ ఆత్రం గోదావరి మారుతీ, కామన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్,వార్డు సభ్యులు చాట్ల తిరుమల-తిరుపతి,కత్తెరపాక కావ్య-ప్రేమ్ కుమార్, పేరం రమ-మహేందర్, జునుగురు గంగజల-గణేష్,తోకల భీమయ్య,వంగల శేఖర్, గ్రామ పెద్దలు మునిగెల భాస్కర్, ముల్కల్ల లచ్చన్న,పేరం రవి, యాట పరమేష్, యూత్ సభ్యులు రాగంశెట్టి ప్రవీణ్, కొత్తపెల్లి రమేష్, కొత్తపెల్లి సురేష్, పేరం రాజేందర్, అచ్చె సాయి కుమార్, చందనగిరి వెంకటేష్, వంగల అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ



**జన్నారం,డిసెంబర్27(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని పలు గ్రామాలలో పశు వైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం రోజున గొర్రెలు, మేకలలో ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. మండలంలోని చింతలపల్లె, రోటీగూడ గ్రామాలలో మేకలు మరియు గొర్రెలలో ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. 3200 గొర్రెలు, 800 మేకలలో ఉచిత నట్టల నివారణ మందులు అందచేశారు. ఈ కార్యక్రమం లో చింతలపల్లె గ్రామ సర్పంచ్ పంజాల సురేష్, రోటీ గూడ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌లు, రైతులు, మరియు సిబ్బంది ఉమేష్, కిషన్, సంజీవ్,రమేష్ గోపాలమిత్ర, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## దిందా గ్రామానికి బస్సు ప్రారంభం....

**చింతలమానేపల్లి, డిసెంబర్ 26,(ప్రజాజ్యోతి) ప్రతినిధి :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మనెపల్లి మండలం దిందా గ్రామానికి నేటి నుంచి ఆర్టీసి బస్సు ప్రారంభం కావడంతో ఈ బస్సు దిందా గ్రామం మీదుగా రావడంతో దిందా గ్రామ మాజీ ఉపసర్పంచ్ నీకడి వెంకటేశ్వర్లు,బస్సుకు పూల మాలలు వేసి స్వీట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దిందా మాజీ ఉపసర్పంచ్ నీకడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దిందా గ్రామనికి సరైన రోడ్డు సౌకర్యం లేఖ వర్షకాలం లో ఎన్నో సంవత్సరాలు గా బస్సు దింద గ్రామం నుండి బస్సు రాదని వర్షకాలం అయిపోయిన తరువాత దీపావళి తర్వాత గుంతలు ఏర్పడిన రోడ్డుకు మరమ్మతులు చేస్తే గ్రామానికి బస్సు వస్తుందని ఈ సంవత్సరం కూడా ఎప్పటి లాగే రోడ్డుకు మరమ్మతులు చెయ్యడంతో నేడు దిందా గ్రామం నుండి బస్సు ప్రారంభం అయిందని అన్నారు బస్సు గ్రామం నుండి ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు అర్టిసి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాగాడి శంకర్, మాజీ ఉపసర్పంచ్ నీకడి వెంకటేశ్వర్లు, నీకడి రంగయ్య, డోకె నారాయణ, ఎల్కారి రాజేశ్ మనోహర్, ఆర్టీసి అధికారులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గం ఏర్పాటు



**జన్నారం,డిసెంబర్27(ప్రజాజ్యోతి) :** రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గాన్ని శనివారం రోజున ఏకగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపకులు సేపూరి గోపాల్ తెలిపారు. ఈ కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా పులిశెట్టి నాగేష్, అధ్యక్షులుగా ఉప్పు తిరుపతి, ఉపాధ్యక్షులుగా పులిశెట్టి లవన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్గా పాలాజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జాలపెల్లి మల్లారెడ్డి, కోశాధికారిగా నిరటి మల్లేష్, అకౌంటెంట్గా ఉప్పు మల్లేశం, కార్యదర్శిగా ఉప్పు సురేష్ అధికార ప్రతినిధిగా జిల్లాపెల్లి మహేష్, మీడియా ప్రతినిధిగా శివనూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా ఉప్పు భూమరెడ్డి, ఓడ్డెటి రమేష్, సలహాదారులుగా ఉప్పు కిరణ్, ఉప్పు లక్ష్మీనారాయణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, సమాజ సేవలో ముందుండి పనిచేస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వం నుండి గల్ఫ్ బోర్డు ప్రక్రియ ప్రారంభించినప్పటికీ రాబోయే అసెంబ్లీ సమావేశాలలో గల్ఫ్ సంక్షేమానికి బడ్జెట్ కేటాయించి త్వరగా ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కల తొలగింపు

వనపర్తి టౌన్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా కేంద్రంలోని బండారునగర్ 24వ వార్డులో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో ప్రమాదాల ముప్పు పొంచివుందని టిఆర్ఎస్ యువజన నాయకుడు



వజ్రాల రమేష్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు శనివారం సిబ్బందితో పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించారు. పిచ్చి మొక్కల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడమే కాకుండా, పాములు, విష పురుగులు చొరబడే ప్రమాదం, విద్యుత్ షాక్‌ల ముప్పు ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని వజ్రాల రమేష్ కోరారు. సమస్యపై తక్షణ చర్యలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల డిసెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆయా గురుకులాల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి ప్రవేశ పరీక్ష రాసేందుకు దరఖాస్తులు




ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.శనివారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ప్రవేశ పరీక్షకు సంబంధించిన కరపత్రాలను గురుకుల విద్యాలయాల అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎస్సీ,ఎస్టీ,బీసీ, జనరల్ గురుకులాల్లో అయిదవ తరగతితో పాటు ఆరు నుంచి తొమ్మిదవ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.అర్హులైన విద్యార్థిని,విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసేందుకు 2026 జనవరి 21 లోగా ఆన్లైన్లో సంబంధిత వెబ్సైట్లో విద్యార్థుల ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డు, బోనఫైడ్,ఫోటో,విద్యార్థి సంతకంతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఆయా తరగతుల్లో ప్రవేశాలు పొందేందుకు ఫిబ్రవరి 22న ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయకర్త శోభారాణి,ప్రిన్సిపాల్ రామాంజనేయులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ మండలంలో గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం

మల్దకల్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్): జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలో గొర్రెలు,మేకల పెంపకదారుల కోసం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ను 22 డిసెంబర్ 2025 నుండి 31 డిసెంబర్





2025 వరకు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మల్దకల్ మండలంలోని పాలవాయి,బిజ్వారం,నేతివానిపల్లి గ్రామాలలో పశువైద్య సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి,సర్పంచుల ఆధ్వర్యంలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది.ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డా.ఉష మాట్లాడుతూ,నట్టల నివారణ మందులు త్రాగించడం ద్వారా అంతర్గత మరియు బాహ్య పరాన్న జీవులు నశించి,జీర్ణవ్యవస్థ మెరుగుపడడంతో పాటు శరీర బరువు పెరుగుతుందని తెలిపారు.అలాగే రోగనిరోధక శక్తి పెరిగి,రక్తహీనత నియంత్రణలోకి వచ్చి,మరణాల శాతం తగ్గుతుందని పేర్కొన్నారు.దీనివల్ల మాంసం ఉత్పత్తి పెరిగి రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మండలంలోని గొర్రెలు,మేకల పెంపకదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 4,589 గొర్రెలు మరియు 584 మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలవాయి సర్పంచ్ సుజాత ఆంజనేయులు,గ్రామస్తులు కె.రాముడు,ఆంజనేయులు,బిజ్వారం సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ కర్రెన్న,నేతివానిపల్లి సర్పంచ్ పద్మ వెంకటేష్,ఉప సర్పంచ్ ముని నాయక్,పశు వైద్యాధికారి డా.ఉషతో పాటు సిబ్బంది రాజేంద్ర,యుగేందర్ రెడ్డి, రామాంజనేయులు,మధు పాల్గొన్నారు.

# చైనా మాంజాపై పంజా — ప్రజల ప్రాణాల రక్షణకే పోలీసుల దూకుడు

## - వన్‌టౌన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు... షాపులపై కఠిన చర్యల హెచ్చరిక

మహబూబ్‌నగర్ డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పరిధిలో చైనా మాంజా విక్రయాలు మరియు వినియోగంపై పోలీసులు అకస్మాత్తు తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు పాన్ చౌరస్తా, మార్కెట్ ఏరియా, రామమందిర్ కూడళ్లలో "చైనా మాంజాపై పంజా" నినాదంతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఎస్.ఐ. సీనయ్య మరియు సిబ్బంది కలిసి ప్రజలకు చైనా మాంజా ప్రమాదాలపై సూచనలు అందించారు. చైనా మాంజా వల్ల చిన్నారులు, వాహనదారులు, పక్షులకు తీవ్రమైన ప్రమాదాలు సంభవిస్తున్నట్లు పోలీసులు వివరించారు. గతంలో గొంతు కోసుకుపోవడం, గాయాలు, ప్రాణనష్టం జరిగిన ఘటనలను ఉదహరిస్తూ మాంజా వాడకాన్ని పూర్తిగా మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. తరువాత వన్‌టౌన్ పరిధిలోని షాపులపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, చైనా మాంజా అమ్మకం, తయారీ, నిల్వ చట్ట విరుద్ధమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన షాపు యజమానులు మరియు వ్యక్తులపై కేసులు



నమోదు చేసి, మాంజాను స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకోనున్నట్లు ఇన్స్పెక్టర్ అప్పయ్య వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా కఠిన చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ డి. జానకి తెలిపారు. ప్రజల ప్రాణాలే ప్రాధాన్యం కాబట్టి ఈ చర్యలు చేపట్టామని, ఎక్కడైనా చైనా మాంజా విక్రయం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పౌరులను ఆమె కోరారు.

# "మహిళల భద్రత కవచం — షీ టీం చర్యలు వేగవంతం"

## - అమ్మాయిలను వేధించిన 18 మంది యువకులకు కౌన్సిలింగ్

## - మహిళల భద్రత కోసం విస్తృత తనిఖీలు, ఈవ్ టీజింగ్‌పై కఠిన చర్యలు : పోలీసుల హెచ్చరిక

మహబూబ్‌నగర్ డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలో మహిళల భద్రత, బాలికల రక్షణ మరియు ఈవ్ టీజింగ్ జానకి ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెలలో పార్కులు, పాఠశాలలు, కళాశాలలు మరియు జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో షీ టీం



నియంత్రణ చర్యల్లో భాగంగా షీ టీం ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. జిల్లా ఎస్పీ దరావత్ సిబ్బంది పర్యటించి తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా సందేహాస్పదంగా తిరుగుతూ అమ్మాయిలను వేధిస్తున్న 18 మంది యువకులను గుర్తించి, వారిని షీ టీం కేంద్రానికి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ బాలికలను వేధించడం తీవ్రమైన నేరమని, ఇటువంటి చర్యలు భవిష్యత్ జీవితం, ఉద్యోగ అవకాశాలు మరియు కుటుంబ గౌరవంపై దుష్ప్రభావం చూపుతాయని ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు. పబ్లిక్ ప్రదేశాల్లో మహిళల భద్రతకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వారికి కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత తమ ప్రవర్తనలో బాధ్యతాయుతమైన మార్పు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఇతర పోలీసులు పాల్గొన్నారు. మహిళలు మరియు బాలికల భద్రతకు భరోసా కల్పించే దిశగా షీ టీం తనిఖీలు, పహారా మరియు అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని జిల్లా పోలీసు శాఖ తెలిపింది.

# కక్షిదారులకు సత్వర న్యాయం దిశగా ముందడుగు

## - రాజ్యాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయం — న్యాయ వ్యవస్థపై విశ్వాసం పెరగాలి: జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్

## - మహబూబ్‌నగర్‌లో నూతన కోర్టు భవన సముదాయం శంకుస్థాపన

మహబూబ్‌నగర్ డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 81 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన కోర్టు భవన సముదాయానికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి, జస్టిస్ టి. మాధవి, జస్టిస్ నందికొండ నర్సింగరావుతో కలిసి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కక్షిదారులకు సత్వర న్యాయం అందించడం, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం న్యాయ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కోర్టు భవనం తగిన స్థలాభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం 14 నవంబర్ 2024న నూతన కోర్టు సముదాయం నిర్మాణానికి ఆమోదం తెలిపిందని తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ సమీపంలోని బండమీదిపల్లి వద్ద 10 ఎకరాల 5 గుంటల స్థలంలో స్టిల్ట్‌తో కలిపి జీ+3 అంతస్తులుగా 10+2 కోర్టు హాల్స్‌తో ఈ భవనం నిర్మించబడనుందని, 24 నెలల్లో పనులు పూర్తికావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. జిల్లా భౌగోళిక, పరిపాలన పరంగా ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, నూతన భవనం ద్వారా న్యాయ సేవల వేగవంతత పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో 30 నవంబర్ 2025 నాటికి 18,446 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మౌలిక వసతులు మెరుగుపడితే కేసుల వ్యవహారాలు వేగవంతం అవుతాయని న్యాయవాదులు, న్యాయమూర్తులు సమర్థంగా పనిచేయాలని సూచించారు. జస్టిస్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ కక్షిదారులు, న్యాయవాదుల చిరకాల కోరికైన కోర్టు సముదాయం నిర్మాణం నెరవేరుతోందని పేర్కొన్నారు. అమెరికాలో మధ్యవర్తిత్వం, ప్రీ-బార్గెనింగ్ విధానాల వలన కేసులు వేగంగా పరిష్కారం పొందుతున్నాయని, మన దేశంలో కూడా మధ్యవర్తిత్వ పద్ధతిని బలోపేతం చేయాలని సూచించారు. జస్టిస్ టీ. మాధవి మహబూబ్‌నగర్ తమ జన్మస్థలం, తల్లినిల్లు అని గుర్తుచేసుకుంటూ జిల్లాకు చారిత్రక ప్రాధాన్యత ఉందని, మౌలిక సదుపాయాలు పెరగడం న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచుతుందని తెలిపారు. సాంకేతికతను పరిమితి వరకు ఉపయోగించి, కృత్రిమ మేధ (ఏ.ఐ)ని సహాయక సాధనంగా మాత్రమే వినియోగించాలన్నారు. జస్టిస్ నందికొండ నర్సింగరావు మాట్లాడుతూ కేసుల పెరుగుదలకు అనేక సామాజిక కారణాలు ఉన్నాయని, నూతన భవనం నిర్మాణం న్యాయ వ్యవస్థకు ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్. ప్రేమలత, జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి, ఎస్పీ డి. జానకి, అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ భుజంగరావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, బార్ అసోసియేషన్ చైర్మన్ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# నల్లకుంట శివాలయాన్ని సందర్శించిన రాయచూర్ ఎమ్మెల్యే బసవన్న గౌడ్ వాల్మీకి

గద్వాల డిసెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణంలో ఉన్న నల్లకుంట శివాలయాన్ని రాయచూర్ ఎమ్మెల్యే బసవన్న గౌడ్ వాల్మీకి శుక్రవారం సందర్శించారు.గద్వాల వాల్మీకి భవన్‌లో నిర్వహించిన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన సందర్భంగా,నల్లకుంట శివాలయ గుడి కమిటీ ఇచ్చిన సాదర ఆహ్వానాన్ని స్వీకరించి శివాలయాన్ని దర్శించారు.ఈ సందర్భంగా శివాలయంలో శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలో కొనసాగుతున్న నూతన నిర్మాణ పనులను రాతికట్టతో పరిశీలించి,నిర్మాణం చాలా బ్రహ్మాండంగా సాగుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని మాటిచ్చారు.నల్లకుంట శివాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బసవన్న గౌడ్ వాల్మీకిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నల్లకుంట శివాలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్,ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాల్,వెంకట్ రాములు (టీచర్), నల్లారెడ్డి,పరమాల రామ్ రెడ్డి,కోశాధికారి శాసనం నాగరాజ్ శెట్టి,కార్యదర్శి రాజు వాల్మీకి,సభ్యులు కటిక బాలాజీ,పెట్రోల్ బంక్ నాగేందర్తో పాటు ఇతర శివాలయ కమిటీ సభ్యులు,వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు వందేళ్ల ఉద్యమ చరిత్ర సదస్సుకు బయలు దేరిన నారాయణపేట మండల ప్రతినిధి బృందం

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) హైదరాబాద్ సుందరయ్య విజ్ఞా విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సిజెఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల చరిత్ర రాష్ట్ర సదస్సుకు, నారాయణపేట,డివిజన్ మండల నాయకులు తరలి వెళ్లడం జరిగింది , CPI ML మాస్ లైన్ జిల్లా కార్యదర్శి B రాము డివిజన్ కార్యదర్శి కాశినాథ్ జిల్లా నాయకులు యాదగిరి



PYL జిల్లా అధ్యక్షులు ప్రతాప్ డివిజన్ నాయకులు చెన్నారెడ్డి నారాయణ హాజీ మండల నాయకులు ఎదిరింటి రాములు. రఫీ రామాంజనేయులు , వి కృష్ణ,PYL భారత్ బాలరాజ్ నయ్యం రాజు,పరుశురాం ఉన్నారు

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

మల్దకల్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి దైవనామ స్మరణ ఎల్లప్పుడూ ఉంటేనే వారి జీవనం సాఫీగా ఉంటుందని దైవచింతనలేని మానవునికి ఆందోళనలు మానసిక ప్రశాంతత లేకపోవడం జరుగుతుందని నైమిశారణ్య శ్రీ వారాహి పీఠాధిపతులు హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి





అన్నారు.శనివారం ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు శ్రీ వేంకటేశ్వర తత్వాన్ని గురించి వివరించారు. ప్రతిరోజు నిత్య కర్మలలో పూజాదికాలు దైవ నామ స్మరణ అలవాటుగా చేసుకోవాలని అప్పుడే వారి జీవనం మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు.అనంతరం ఈవో సత్య చంద్రారెడ్డి స్వామీజీకి సన్మానించారు.పట్వారి అరవిందరావు స్వామివారి శేష వస్త్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు మధుసూదనాచార్య,రవి, చంద్రశేఖర రావు,మధుసూదన్ రెడ్డి,పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి,బాబురావు,వెంకోబరావు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా పెద్దొడ్డి రామకృష్ణ ఎన్నిక

మల్దకల్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో నిర్వహించిన 13 మంది సర్పంచుల సమావేశంలో,సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా పెద్దొడ్డి గ్రామ సర్పంచ్ పెద్దొడ్డి రామకృష్ణ,ఉపాధ్యక్షుడిగా



పీ.వినోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు పాల్గొన్నారు.సమావేశానికి పెద్దొడ్డి,మంగంపేట,పెద్దపల్లి,పానంపల్లి, సద్దలోనిపల్లి,మద్దెలబండ,విఠలాపురం,మల్లెం దొడ్డి,ఎల్కూరు,పాల్వాయి,మల్దకల్, నేతివానిపల్లి,అడిరాల్ చెరువు గ్రామాల సర్పంచులు హాజరయ్యారు.ఈసమావేశంలో మండల అభివృద్ధి,గ్రామపంచాయతీల సమస్యలు,ప్రజలకు మెరుగైన సేవలందింపుపై చర్చించారు.సర్పంచుల సంఘం ద్వారా గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని నూతనంగా ఎన్నికైన నాయకులు పిలుపునిచ్చారు.

# ఖాజీపూర్‌లో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ యం.సాయిలు

మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్27: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ యం.సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో



గ్రామంలోని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ యం.సాయిలు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు.అందులో భాగంగా పేద కుటుంబాలకు నాణ్యమైన చీరలు అందించడం అభినందనీయమని అన్నారు.ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా గ్రామ స్థాయిలో కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ జంగంబాబు,మద్దూర్ మండల ఉపాధ్యక్షుడు సి.చంద్రప్ప,ఉపసర్పంచ్,వీరారెడ్డి,వార్డు సభ్యులు,గ్రామ వివోఏలు గ్రామ పెద్దలు,పార్టీ నాయకులు,మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నారాయణపేట ఇన్చార్జి కలెక్టర్ గా ప్రతీక్ జైన్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా ఇంచార్జ్ ( FAC) కలెక్టర్గా ప్రతీక్ జైన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ నెల



17 నుంచి వచ్చే నెల (2026 జనవరి) 11 వరకు లాంగ్ లీవ్ పెట్టడంతో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తూ సీ.ఎస్. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27 నుంచి వచ్చే నెల జనవరి 11 వరకు జిల్లా ఇంచార్జీ కలెక్టర్ గా ప్రతీక్ జైన్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

# మట్టి పేరుతో రైతులను దోపిడి..?

- ఆఫీసర్లు అలర్ట్ అయ్యి తగు చర్యలు తీసుకోవాలి
- లేనియెడల అన్నదాత పక్షాన ఉద్యమిస్తాం
- తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో పలు విత్తన కంపెనీలు వరి విత్తన ఉత్పత్తి కోసం రైతులకు మేల్ ఫిమేల్ ఓపి వెరైటీ వరి విత్తన ఉత్పత్తి చేయిస్తున్నారని అయితే కొందరు ఆర్గనైజర్లు అన్నదాతను నిట్ట నిలువున దోపిడీ చేస్తున్నారని ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ పేర్కొన్నారు. రైతుల నుండి ధాన్యం కొనేటప్పుడు బస్తాకు కిలో, మట్టికి కిలో, అని ఒక బస్తాకు రెండు కిలోల ధాన్యం కోత విధిస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు కోత సమయంలో హార్వెస్టర్లతో కోస్తున్నారు ఎండబెట్టుటకు పరదాలు వేసి ధాన్యాన్ని ఎండబెడుతున్నారని ఇలాంటి అప్పుడు మట్టి ఎక్కడ కలుస్తుంది..? అని ప్రశ్నించారు. పూర్వకాలంలో మనుషులతో కోయించి ఎడ్లతో బంతి కొట్టినప్పుడు కళ్ళములో పరదాలు వేసేవారు కాదు అప్పుడు పరదాలు లేవు..? కాబట్టి అప్పుడు ధాన్యంలో మట్టి కలిసేదని వివరించారు. మట్టికి కిలో అనేది వెంటనే తీసివేయాలని కోరారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బాధ్యులైన కంపెనీల పై సీడ్ ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దోపిడి సీడ్ ఆర్గనైజర్లు కంపెనీలు కలిసి ఆడుతున్న నాటకంపై ప్రభుత్వం స్పందించి బాధ్యులైన ఆర్గనైజర్లపై సీడ్ కంపెనీలపై దీనికి సహకరిస్తున్న మార్కెటింగ్ శాఖ వ్యవసాయ శాఖ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో దీనిపై రైతులకు న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కొంతమంది రైతులు తన దృష్టికి ఈ విషయాలను తీసుకొచ్చారని అన్నారు. ఒకే కంపెనీకి చెందిన ఇద్దరు ఆర్గనైజర్లు ఒకరు ఒకరకంగా, మరొకరు మరోరకంగా, దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మధ్యలో వారు దోచుకుంటున్నారని దీనిమీద అధికారులు స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఈ సందర్భంగా భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, జిల్లా సలహా దారుడు సుకినే సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, జిల్లా కార్యదర్శి సురావు బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ భూమిలో అక్రమ నిర్మాణం... అదే స్థలంలో వైన్ షాప్ నిర్వహణ





- ధర్మసాగర్ మండలంలో సీలింగ్ చట్టానికి తూట్లు
- రోడ్డుపైనే పార్కింగ్ వాహనదారులకు ఇబ్బందులు
- వైన్ షాప్ ప్రక్కనే బహిరంగ మద్యపానం

**ధర్మసాగర్, డిసెంబర్27(ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో సీలింగ్ చట్టాన్ని బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మణాలు చేస్తున్నారు. ప్రభుత్వ అధీనంలో ఉండాల్సిన సీలింగ్ భూమిపై అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపట్టడమే కాకుండా, అందులోనే వైన్ షాప్ నిర్వహిస్తున్నా అధికారులు చూసిచూడనట్టు వదిలేస్తున్నారు. సీలింగ్ భూమి అంటే ప్రభుత్వ అధీనంలోకి వచ్చే భూమి. ఆ భూమిని వ్యక్తిగత అవసరాలకు వినియోగించటం పూర్తిగా చట్ట విరుద్ధం. అయినప్పటికీ కొందరు వ్యక్తులు సంభందిత శాఖల అధికారుల అండదండలతో ఆ స్థలంలో నిర్మాణాలు చేపట్టి వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణం ప్రక్కనే ఉన్న పచ్చటి పొలాలలో మందు బాబులు బహింరంగ మద్యపానం చేస్తూ వాహనదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇలా ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన సీలింగ్ భూమిలో నిర్మాణానికి అనుమతులు ఇచ్చిఅందులో వైన్ షాప్ నిర్వహణకు అనుమతులు ఇచ్చిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రధాన రహదారి ప్రక్కనే ఈ వైన్ షాపు నిర్వహించడం వల్ల వైన్ షాపుకు వచ్చిన వాహనాలన్ని రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది.

# తెలంగాణ రాష్ట్ర జంగమ అధ్యక్షులు శివైక్య రుమాళ్ళా మఠం విశ్వేశ్వరయ్య సంస్మరణ దినోత్సవం

హనుమకొండ జిల్లా జంగమ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ కోగిలవాయి మఠం సురేష్

**హనుమకొండ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమకొండ జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్త, వర్కింగ్ ప్రెసిడెంట్ కోగిలవాయి మఠం సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర జంగమ అధ్యక్షులు వైద్య శివైక్య శ్రీ రుమాల మఠం విశ్వేశ్వరయ్య సంస్మరణ దినోత్సవం హైదరాబాదులో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్గా ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్‌లకు రుమ్మాల విశ్వేశ్వరయ్య ఏనలేని సేవలు చేసి ఉన్నారని వారి అడుగుజా అడుగుజాడల్లో నడుచుకోవాలని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమానికి హనుమకొండ జిల్లా జంగం సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ బాబు అధ్యక్షులు గురుదత్త మంగినపల్లి సదాశివుడు శివకుమార్ గణేష్



వరంగల్ జిల్లా జంగమ సమయ అధ్యక్షులు కాపతి సుభాష్ మట్టం రాజేష్ గుడిగందుల ఆనంద్ హాజరైనారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా జంగమ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ కే సురేష్ బాబు మాట్లాడుతూ శ్రీ రుమాల్ల విశ్వేశ్వరయ్య జంగమ పేద కుటుంబాలకు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు చేసినారు. పేద కుటుంబాలకు పెళ్లి ఖర్చులకు మరియు వైద్య ఖర్చులకు తన సొంత డబ్బులను ఇచ్చి పేద ప్రజలకు ఎంతో సహాయం చేశారని వారు మా మధ్యల లేనందుకు ఎంతో బాధగా ఉందని వారు లేని లోటు తీవ్రమైనదని అదేవిధంగా వారి చేసిన సేవలు వారి అడుగుజాడల్లో జంగమ సమయాలు నడుచుకోవాలని అదేవిధంగా పేద జంగం కుటుంబాలను ఆదుకోవాలని సమాజాన్ని అభివృద్ధి పథంలో ఏ విధంగా అయితే విశ్వం అన్న నడిపించారు అదే విధంగా ఉన్న సమాజాలు కూడా నడిపించాలని కోరుకుంటున్నాను వారికి ఆత్మ శాంతి కలగాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాం.

# 25వ మండల పూజ ముగింపు మహోత్సవం పూర్ణాహుతి





**నర్సంపేట డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట డిసెంబర్ 27 2025 శనివారం శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో 25వ రజోత్సవాల వేడుకలలో మండల పూజ చివరి రోజు ఆలయ చైర్మన్ కమిటీ బృందం వారు గర్భగుడి నుండి ప్రధాన అర్చకుల చేతుల మీదుగా పూర్ణాహుతి హోమ గుండా పూజ ద్రవ్యా ఫలాలు శిరస్సుపై స్వీకరించి ఆలయ చుట్టు ప్రదక్షిణలు చేయగా ఆగ్నేయ దిశలో హోమగుండ ప్రదేశానికి చేరుకొని పూజలో నిమగ్నమై జ్యోతులు వెలిగిస్తూ హోమగుండంలో పూర్ణాహుతి ద్రవ్యాలు అగ్నిదేవునికి సమర్పించగా ముగింపు 25వ మండల పూజ మహా అన్న ప్రసాద వితరణలో బాధ్యులు ఆలయం నుండి నూతన వస్త్రాలు ధరించి ఆలయ ప్రధాన అర్చకులు దేవిష్ మిశ్రా బృందంచే పూజ నిర్వహణలో ఆసినులైన అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహ ప్రాంగణంలో అఖండ దీపం వెలిగిస్తూ 18 మెట్ల పడి మెట్లపై జ్యోతులు వెలిగిస్తూ పూలు టెంకాయలు హారతులు సమర్పించగా శరణు ఘోష కీర్తనలచే స్వామివారి నైవేద్యం శిరస్సుపై తీసుకొని ఆలయం చుట్టూప్రదక్షిణలు చేస్తూ నర్సంపేట డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్ వారు దాసరి శ్రీమత మల్లారెడ్డి దాసరపల్లి వాస్తవ్యులు, నర్సంపేట డివిజన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు భాస స్వర్ణలత శంకర్ బిఆర్ కిరణం నర్సంపేట డాక్టర్ అంద్రు వనజ రాజేంద్రప్రసాద్ రెడ్డి డాక్టర్ పి భారతి డాక్టర్ గోపాల్ లింగాల అమృత వంశీధర్ రెడ్డి పప్పు విజయ రవీందర్ రెడ్డి పిడిఆర్ శుభకార్య హాల్ రామోజీ శ్వేత హరి గార్ల భవదిక మంచిగా విజయ రవీందర్ మహేష్ స్రవంతి ఆగుల జ్యోతి రవితేజ సైఫా రవి సురేష్ వంగర శ్రీ రవళి అశోక్ కోనేరు చంద్రకళ రాజ్ కుమార్ వరంగల్ వాస్తవ్యులు మండ సుమలత రాజు డాక్టర్ రజనీ దేవి మోహన్ రెడ్డి కుమారులు డాక్టర్ భరత్ రెడ్డి చక్రవర్తి హాస్పిటల్ కుమార్తె మౌనిక రెడ్డి చల్ల శ్రీనివాస్ రెడ్డి నెక్కొండ వాస్తవ్యులు ఈగ మౌనిక ప్రదీప్ అమరాన్ సేన పెరుమాండ్ల మనసా శ్రీధర్ రెడ్డి మూడు విజయ దేవేందర్ వేపచెట్టు తండా సర్పంచ్ ప్రతాపనే శ్రీకాంత్ సంతోష్ కొడకండ్ల బిక్షపతి కీర్తిశేషులు సరస్వతి కుమారులు శ్రీధర్ కిరాణం నర్సంపేట బొంపల్లి సాయికిరణ్ రావు తల్లి జయలక్ష్మిలు స్వామివారికి నైవేద్యం సమర్పించగా మాలాధర స్వాములు భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో తోడ్పడుతున్నస్త లదాతలు దాతలు అన్నదాతలు భక్తులకు మాల ధారణ స్వాములకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం దినదిన అభివృద్ధిగా ఆలయంలో ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింగర్ కొండ మాదాశంకర్ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ స్థల దాతలు అన్నదాతలు మాదారపు చంద్రశేఖరం దేవునూరి అంజయ్య శ్రీరాం ఈశ్వరయ్య వంగేటి గోవర్ధన్ ఇరుకుల్లా వీరలింగం దుబ్బా రమేష్ పబ్బ రమేష్ దోమ కుంట్ల సదనందం తక్కలపల్లి చలపతిరావు యుగంధర్ శ్రీనివాస్ పాలకుర్తి శ్రీనివాస్ వదినేపల్లి శ్రీనివాస్ ఇరుకు కోటేశ్వరరావు కోమండ్ల భూపాల్ రావు దొడ్డ వేణు మల్యాల రాజు ప్రవీణ్ పబ్బా శ్రీనివాస్ అనంతుల రామనారాయణ ప్రతాపని శ్రీకాంత్ సంతోష్ మదనపల్లి సత్యనారాయణ మాలే రాజేష్ బండారుపల్లి చెంచారావు ఇరుకుల్లా శ్రీనివాస్ కృష్ణమూర్తి మాదాపూర్ రవీందర్ బాదం అనిల్ శ్రీరాముల శంకరయ్య పుల్లూరి కపిల్ స్వామి గౌడ్ కే భరత్ కార్తీక్ క్రాంతి శ్రీరామ్ కిరణ్ ఆకుల ప్రభాకర్ అర్చకులు గురుస్వాములు ఆలయ కమిటీ బృందం ఆలయ గుమస్తా దేశి రాము బృందం మాలదరణ స్వాములు మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తోటి ఉపాధ్యాయుని దహన సంస్కారాలకు 30 వేల ఆర్థిక సహాయం

– ప్రధానోపాధ్యాయులు కొత్తూరు



**రాయపర్తి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొత్తూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆదేశానుసారం అకాల మరణం చెందిన ఉపాధ్యాయులు మల్లెపాక రాము కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం ప్రభుత్వం నుండి ఇవ్వవలసిన 30,000 రూపాయలు పాఠశాల ఉపాధ్యాయ బృందం శనివారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికిన రాయపర్తి బిఆర్ఎస్ శ్రేణులు

– ఎస్సార్ అర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**రాయపర్తి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :** మహబూబాబాద్ జిల్లా కేటీఆర్ పర్యటనలో బాగంగా తొర్రూర్ మండల కేంద్రంలో పాలకేంద్రం వద్ద పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కేటీఆర్‌కి స్వాగతం పలికారు. రాయపర్తి మండలం నుండి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మరియు మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు.



# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**ధర్మసాగర్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ధర్మసాగర్ ఎస్సై దిలీప్ అన్నారు. శనివారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. శ్రీధర్ రావు ఆదేశాల మేరకు, ధర్మసాగర్ మండల పరిధిలోని దేవునూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ధర్మసాగర్ ఎస్సై దిలీప్ విద్యార్థులకు వివరించారు. అనవసర లింకులు క్లిక్ చేయకూడదని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రాజు, రాజేష్, శరదృతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోలీసుల నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మండల ప్రెస్ క్లబ్ సభ్యులను ఘన సన్మానం

- ముఖ్య అతిథిగా టీఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కాకతీయ వనవిహార్ లో శనివారం తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో మండల విలేకరులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి ఆర్ ఆర్ ఎస్ హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై పాత్రికేయ మిత్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాతూరి చంద్రమౌళి, గౌరవ అధ్యక్షుడు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షులు 1 చిర్ర ఉదయచందర్, 2 శ్రీరామోజు సతీష్ చారి, ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి సదానిరంజన్, సహాయ కార్యదర్శులు 1, కొలిపాక శ్రీనివాస్,2, జూపాక శ్రీనివాస్, కోశాధికారి కందుకూరి మహేశ్వర చారి, పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు అంబాల ప్రవీణ్, నరేష్ బెజ్జంకి, బొంకూరి వంశీ, చిలుముల ప్రమోద్, ఎర్రోళ్ల రాజబాబు, అడ్డూరి అనిల్, కర్రే తిరుపతి, పాల్గొన్నారు పాలకవర్గం మొత్తాన్ని ఘనంగా సన్మానించిన హింగే భాస్కర్ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మత్తులు ప్రారంభం- బానోత్ మహేందర్





**నర్మెట, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని మల్కాపేట గ్రామపంచాయతీ పరిధిలోగల ఎనేతండా నుండి గుంటూరుపల్లి వరకు రోడ్డు మరమ్మత్తు పనులను నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ ప్రధమ పౌరుడు మహేందర్ సొంత ఖర్చులతో నిర్మిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తే సమాజం అభివృద్ధిలో పురోగతి సాధిస్తుందని అన్నారు. ఉప సర్పంచ్ బానోత్ నరేందర్ హనుమాన్ లాలు గణేష్ లక్ష్మణ్ రవి నరి సోమన్ గణేష్ గూడ నాయకులు పాల్గొన్నారు.

# యువతలో ఆధ్యాత్మిక విలువలు పెంపొందాలి

– మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 27 :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజునగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రథానికి జెండా ఊపి రథయాత్రను ప్రారంభించారు. హరేకృష్ణ మూమెంట్ ద్వారా యువతలో భక్తి, ఆధ్యాత్మిక విలువలు పెంపొందుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి శాంతి, ఐక్యతను చేకూరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గండ్ర జ్యోతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తుల నామస్మరణతో, హరేకృష్ణ కీర్తనలతో మార్మోగాయి..

# బెస్ట్ సేవా గోల్డెన్ నంది జాతీయ అవార్డు అందుకున్న బయ్యన మహేందర్




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 27 :** శనివారం రోజున ఆత్మీయత సేవా సొసైటి గత 8 సంవత్సరాలుగా ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఎన్నో రకాలుగా నిస్వార్థంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు మనం ఫౌండేషన్ ఫౌండర్ డా. చక్రవర్తి హైదరాబాద్ లో డైరెక్టర్ రేలంగి నరసింగరావు చేతుల మీదులుగా "బెస్ట్ సేవా గోల్డెన్ నంది జాతీయ అవార్డు 2025 " అనే అవార్డు ని అందించారు. ఈ సందర్బంగా ఆత్మీయత సేవా సొసైటి ఫౌండర్ మరియు అధ్యక్షులు బయ్యన మహేందర్ మాట్లాడుతూ మేము చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి ఈ అవార్డు ని బహుకరించిన మనం ఫౌండేషన్ చైర్మన్ డా. చక్రవర్తి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ అవార్డు రావడానికి కారకులైన సేవా చేయడానికి ఎల్లవేళలా ప్రోత్సహిస్తున్న నా భార్య సంధ్యారాణి కి,ఆత్మీయత సేవా సభ్యులకు మరియు సొసైటికి ఎల్లవేళలా సహాయం అందిస్తుస్తున్న దాతలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఆత్మీయత సేవా సొసైటి సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు.

# ప్రమాణ స్వీకారంతోనే పనుల బాట పట్టిన సర్పంచులు

## గ్రామ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రజాప్రతినిధులు

తుంగతుర్తి, డిసెంబర్ 27,(ప్రజా జ్యోతి): గ్రామాల్లో నూతనంగా పదవులు స్వీకరించిన సర్పంచులు బాధ్యతలు చేపట్టగానే ప్రజా సమస్యల పరిష్కారానికి నడుం బిగించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు,





విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నారు.ప్రజలతో నేరుగా సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలను తెలుసుకొని సర్పంచులు సైతం స్వయంగా పనులలో పాల్గొని తక్షణ చర్యలు చేపడుతున్నారు. తుంగతుర్తి మండల వ్యాప్తంగా గత నెల రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో నీటి ఎద్దడిని గుర్తించిన మండల పరిధిలోని గానుగుబండ సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కరుణాకర్, అన్నారం సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, బండ రామారం సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ తో పాటు పలు గ్రామాల సర్పంచులు గత కొద్ది కాలంగా నిరుపయోగంగా ఉన్న బోరు బావులను గుర్తించి అందులో పైపులు వేయించి, మోటార్లను రిపేర్ చేయించి నల్లాల ద్వారా ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ...గ్రామాభివృద్ధే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తామని సర్పంచులు స్పష్టం చేశారు. గ్రామస్తులు కూడా సర్పంచుల, వార్డ్ సభ్యుల చొరవపై హర్షం వ్యక్తం చేస్తూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# 50 కిలోల బియ్యం అందజేత

ఆలేరు డిసెంబర్ 27( ప్రజా జ్యోతి): ఆలేరు మండలం లోని గొలనుకొండ గ్రామానికి చెందిన వంగల భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం తో వారి కుటుంబ నికి బిర్లా ఫౌండేషన్ చైర్ పర్సన్ బిర్లా



అనిత ప్రగడ సానుభూతి తెలిపి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదిరెడ్డి, ఉపసర్పంచ్ యాదగిరి,మాజీ ఎంపీటీసీ రామ్ మల్లయ్య,ఓబీసీ మండల అధ్యక్షుడు మధు, నాయకులు యాదగిరీ, రామకృష్ణ రెడ్డి,వేణు, యాదగిరి, సత్యనారాయణ,పద్మ, కవిత,శ్రీనివాస్,నవీన్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందుల ద్వారా జీవాలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

## మండల పశు వైద్య అధికారి చైతన్య



ఆలేరు డిసెంబర్ 27( ప్రజా జ్యోతి): నట్టల నివారణ మందుల ద్వారా జీవాలలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని మండల పశు వైద్య అధికారి చైతన్య అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామంలో సర్పంచ్ గ్యార కవిత చే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 360 గొర్రెలు,135 మేకలకు నట్టల మందు తాగించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు మహేందర్, జనే శ్రీను,భారతమ్మ,మల్లేష్,సిబంది రమ,స్వామి,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# 50 కిలోల బియ్యం అందజేత

ఆలేరు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ఇటీవల



చనిపోయిన చిటకోరు నరసమ్మ కుటుంబ సభ్యులను టీపీసీసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, కొల్లూరు సర్పంచ్ సుధారాణి, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్,మాజీ సర్పంచ్ శంకరాయ, ఉపసర్పంచ్ గాజుల దశరథ,దీప, బిక్షపతి, అరుణ,మస్తాన్, అంజయ్య,యాదగిరి, సుధాకర్, కర్ణాకర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రియాలలో నట్టల నివారణ మందుల పంపిణీ

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి): మండలంలోని ఇంద్రియాల గ్రామంలో శనివారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ, పశుసంపద ఆరోగ్యంగా ఉంటేనే రైతుల



ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెవల్లి అశోక్, వెటరినరీ డాక్టర్ రఘు కిషోర్, పైశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గొర్రెల యజమాని దరావత్ మోతీరాం, రైతులు పావిరాల శంకరయ్య, బద్దం రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నూతన సర్పంచులకు ఎమ్మెల్యే సన్మానం

చింతపల్లి డిసెంబర్ 27(ప్రజాజ్యోతి) స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ





నూతన సర్పంచులను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఘనంగా సన్మానించారు.శనివారం దేవరకొండ మండల కేంద్రంలోని శివసాయి గార్డెన్ లో నూతన సర్పంచులకు సన్మాన సభ ఏర్పాటు చేశారు.దేవరకొండ నియోజకవర్గంలో ఇటివల కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను మంత్రి రఘువీరారెడ్డితో కలిసి ఎమ్మెల్యే బాలునాయక్ ఘనంగా సన్మానించారు.ఇందులోనే భాగంగా చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి,ఉప్పరపల్లి,వర్కల, రాయినిగూడెం తదితర గ్రామపంచాయతీల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను మంత్రి, ఎమ్మెల్యే బాలునాయక్ ఘనంగా సన్మానించి పలు సూచనలు చేశారు.గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ప్రతి సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి పేదవారికి అందేలా చూడాలని కోరారు.ప్రజాపాలనలో గ్రామస్థాయి ప్రజాప్రతినిధులే ప్రభుత్వనికి బలమని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు.గ్రామాల్లో ఉన్న సమస్యలను తన దృష్టికితెస్తే ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి అన్నివిధాలుగా సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.ఇక గ్రామాల్లో అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని సర్పంచులు తెలిపారు.

# రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్ బిసి కాలనీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం అకాడమీ జూన్ లో ప్రారంభమయ్యే నాటికి తరగతి గదులు, విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఎంట్రన్స్ గ్రౌండ్, క్రికెట్ గ్రౌండ్, త్రాగునీరు, ఆట స్థలాల తో సహా పూర్తి చేయాలని ఇంజనీర్,కాంట్రాక్టర్ ల ను ఆదేశించారు. ఇందుకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని, అలాగే పనులు నాణ్యత ప్రమాణాలతో ఉండాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, ఇంజినీర్, కాంట్రాక్టర్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.





# రాజేష్ కుటుంబానికి మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అండగా ఉంటుంది

## చిలుకూరు ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలి

## మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డపుకు మల్లయ్య

కోదాడ టౌన్,డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు



కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డపుకు మల్లయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం కోదాడ పట్టణంలోని రాజేష్ నివాసానికి సూర్యాపేట తుంగతుర్తి కోదాడ నుంచి మాదిగ న్యాయవాదులు వెళ్లి తల్లి లలితమ్మను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ సీఐ ప్రతాప లింగం పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయడం జరిగిందని అదేవిధంగా చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి పై కేసు నమోదు చేసినప్పటికీ నేటి వరకు సస్పెండ్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు.వెంటనే సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలు అన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలుపుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి



అరెస్టు అధికారికంగా ప్రకటించేంతవరకు నిరసన దీక్షలు, ధర్నాలు రాస్తారోకాలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి , ఆధ్వర్యంలో కొనసాగుతాయని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, కోదాడ అధ్యక్షులు దిరిశనపు దావీద్, న్యాయవాదులు మందుల శ్రీనివాస్, మీసాల శ్రీనివాస్, నవీన్,అంజిబాబు, వంశీ, కర్ల రాజేష్ తమ్ముడు కర్ల కమల్, కుడుముల వెంకటయ్య, యేసుపొంగు కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# జూడో లో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు

## అభినందించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, డిసెంబర్ 27,( ప్రజాజ్యోతి ): దేవుడా పట్టణంలోని సెయింట్ జాన్స్ స్కూల్ కి చెందిన విద్యార్థులు ఎన్ మణిస్వాత్విక్, కే కౌశల్ లు జూడో పోటీలలో బంగారు పతకాలు సాధించారు. ఈనెల 26న మోత్కూర్ లో మైనస్ 60 కేజీల విభాగంలో మణిసాత్విక్, మైనస్ 90 కేజీల విభాగంలో కె కౌశల్ లు అద్భుతమైన ప్రతిభతో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాలు గెలుపొందారు. ఈనెల 28,29,30తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి జూడో



పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను, కోచ్ కె. శ్రీధర్ లను శనివారం ఎమ్మెల్సీ కేశవత్ శంకర్ నాయక్ అభినందించారు. ముందు ముందు మరింత ప్రతిభతో అనేక అవార్డులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు,మిర్యాలగూడ పట్టణానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పరంగా జూడో క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ అన్నారు. జూడో క్రీడ ఒలింపిక్ లో గుర్తింపు పొందిందని, జూడస్ సర్టిఫికెట్ ఉన్నట్లయితే స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ జాబ్లో కూడా ఉపయోగ పడుతుందన్నారు. అందువలన విద్యార్థులు శారీరక మానసిక వికాసానికి నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంగ్ క్రికెటర్స్ అధ్యక్షుడు డి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# జంగాలవారి గూడెంలో నిఘా నేత్రాలు ఏర్పాటు

నిడమనూరు, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలంలోని గుంటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని



జంగలవారి గూడెంలో నిడమనూరు ఎస్ఐ ఉప్పు సురేష్ ఆదేశాల మేరకు నిఘా నేత్రాలు ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా దాతలు ఉప సర్పంచ్ కళ్ళెం యాదయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిరిశాల యాదగిరిలు మాట్లాడుతూ నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడంతో నేరాలు, దొంగతనాలు, ప్రమాదాలకు అరికట్టవచ్చు అని పేర్కొన్నారు.అదేవిధంగా మిగితా మరికొందరు ఏడవ వార్డ్ మెంబర్ మోతే ఎల్లయ్య, శిరీషాల నరసింహ, దబ్బా కొట్టు శిరీషాల భాస్కర్, సిరిశాల సోమయ్య ,వానరాశి తిరుపతయ్య ,శిరీషాల నరసింహ ,సిరిశాల సహదేవ్, ఆలేటి తిరుపతయ్య, సిరిశాల లక్ష్మణ్, కళ్లెం సుధాకర్, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా నీడగా ఉంటామని మనవి చేస్తున్నామని తెలిపారు.

# ఇచ్చిన మాట నెరవేర్చిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

## సొంత నిధులతో కోతుల పట్టివేత

## ఇటువంటి సర్పంచ్ మా ఊరిలో ఉండడం అదృష్టం

## బి ఎన్ తిమ్మాపురం గ్రామస్తులు

భువనగిరి,రూరల్ డిసెంబర్ 27(ప్రజాజ్యోతి): భువనగిరి మండలం లోని బి ఎన్ తిమ్మాపురం సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన,నాడే తొలి సంతకం చేసి ఊర్లో, కోతులను నివారిస్తానని చెప్పిన,మాట కట్టుబడి గ్రామం లోని కోతులను దగ్గరుండి,పట్టించి అడవిలో వదిలి వేయడం జరిగింది.ఈ సందర్భంగా



తిమ్మాపురం గ్రామస్తులు మాట్లాడుతు కోతులు పంట పొలాలను, నివాస గృహాలలో ఉండే వస్తువులను నాశనం చేస్తున్నా యని,తెలిసి తన సొంత నిధులతో కోతులను పట్టించి పెద్ద సమస్యను పరిష్కారం చేసారని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా సర్పంచ్ మాట్లాడుతూ కోతులును పట్టుకొని అడవిలో వదిలి పెట్టాలని సూచించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనే యులు,మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,వార్డు సభ్యులు,దొంకెన పాండు రంగం,జిన్న నర్సింహ,పిన్నం సత్తయ్య హంసమ్మ,పిన్నం పాండు,కవిత,తోటకురి పాండు,మాజీ వార్డు సభ్యులు వి,పరమేష్,మాజీ కోఅప్షన్ మెంబర్ డి,అశోక్,బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులుఎండీ బాబా,మాజీ స్కూల్ చైర్మన్ మహేందర్,మహిపాల్ రాము,అనిల్,జిన్న శ్రీను కిష్టయ్య,అశోక్,బిచ్చల మహేష్,మల్లేష్,మహేష్ ఎండీ మునీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

## సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ డిసెంబర్ 27(ప్రజాజ్యోతి) తిమ్మాపురం గ్రామ,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్యాధికారి నల్లమాసు జహంగీర్ గౌడ్ సమక్షంలో బిఎన్ తిమ్మా పురం గ్రామంలో,ఉన్న 665 గొర్రెలు 811 మేకలకు ఉచితంగా నట్టల,నివారణ మందులు గ్రామంలో ఉన్న 30 మంది రైతులకు అందజే యడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ



ప్రభుత్వం అందించే ఈ యొక్క నట్టల నివారణ,మందును రైతులు తీసుకుని ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియో గపరుచుకొని గొర్రెల,మేకల పెంపును అభివృద్ధి చేసుకోవాలని కోరారు.అదే విధంగా పశు వైద్యాధికారి తో సర్పంచ్ మాట్లాడుతూ,మన గ్రామంలో ఇంకా పశువులకు గాని,మేకలకు గొర్లకు గాని ఏమైనా,పనిముట్లు,మందులు అవసరం ఉంటే నన్ను సంప్రదింస్తే నా సొంత నిధులతో,పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు,మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,వార్డు సభ్యులు దొంకేన పాండురంగం,జిన్న నర్సింహ,పిన్నం పాండు కవిత,పిన్నం సత్తయ్య హంసమ్మ,తోటకురి పాండు మాజీ వార్డు సభ్యులు వి పరమేష్,మాజీ కోఅప్షన్ మెంబర్అశోక్,బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు ఎండీ బాబా,మాజీ స్కూల్ చైర్మన్ మహేందర్,మహిపాల్ రాము,అనిల్,జిన్న శ్రీను కిష్టయ్య,అశోక్,బిచ్చల మహేష్,మల్లేష్,మహేష్ ఎండీ మునీర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహామ్మదాపురం పాఠశాలను తనిఖీ చేసిన సర్పంచ్

నాంపల్లి, డిసెంబర్,27(ప్రజా జ్యోతి): మండలంలోని మహామ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలోగల ప్రాథమిక పాఠశాలను నూతన సర్పంచ్ బొమ్ము సంతోష చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, వంటగదిని సందర్శించి, పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో నట్టల నివారణ మందులు పంపిణీ

నార్కట్ పల్లి, డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో శనివారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా



సర్పంచ్ బోడ సత్యనారాయణ మాట్లాడుతూ... పశు సంపద ఆరోగ్యంగా ఉంటేనే రైతుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ చింత యాదయ్య, గొల్ల సంఘం నాయకులు బెల్లి నాగేంద్రబాబు, ఎల్లప్ప, చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు బోడ పరమేష్ పాల్గొన్నారు.

# రెండవసారి సర్పంచ్ శోభన్ బాబుకు సన్మానం

ఆలేరు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు రెండవసారిగా ఎన్నిక కావడంతో శనివారం ఆలేరు పట్టణంలో శర్బనాపురం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎదు వెంకటేష్ , కార్యదర్శి శ్రీశైలం, జాంగిర్, కృష్ణ ,నర్సింలు, వెంకటేష్ ,నవీన్, రాములు తదితరులు పాల్గొన్నారు



# రావుట్లలో సీతారామ నామస్వరనతో ఆధ్యాత్మిక వాతావరణం అన్నప్రసాద వితరణతో భక్తుల వెల్లువ

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 27 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం రావుట్ల గ్రామ సమీపంలో ఇటీవల భారీ వర్షాల కారణంగా భూమి నుండి వెలిసిన సీతారామచంద్రమూర్తిల విగ్రహాల వద్ద శనివారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కొడిగెల రాజ్‌కుమార్ మాట్లాడుతూ,





భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని అన్నారు. సీతారామాలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ నత్తి భూమయ్య మాట్లాడుతూ, వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు విగ్రహాలు భూమి నుండి బయటపడటంతో, గ్రామ పెద్దల నిర్ణయంతో అవి వెలిసిన స్థలంలోనే ప్రతిష్ఠించామని తెలిపారు. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని గ్రామస్తులు నిర్ణయించారని చెప్పారు. విగ్రహాల ప్రతిష్ఠతో గ్రామానికి శుభఫలితాలు కలుగుతున్నాయని గ్రామ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారు.నూతన ఆలయ కమిటీ చైర్మన్ గణేష్ మాట్లాడుతూ, ఆవులు మేకలు కాసేవారు విగ్రహాలను గమనించి గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. దాదాపు రెండు నెలల క్రితం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించామని, ఆ కార్యక్రమంలో భాగంగానే ఈరోజు అన్నసత్రం ఏర్పాటు చేసినట్లు వివరించారు. త్వరలోనే సీతారామాలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడిగెల రాజ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ గణేష్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ నత్తి భూమయ్యతో పాటు ఉప్పల రాజేందర్, నాని, సాయిలు, భూమేష్, సురేందర్, పిల్లి చిన్న గంగారం, ఖుషి, రాజలింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# కిడ్స్ పార్క్ స్కూల్లో జూనియర్ షెఫ్ డే

## ఇంటి ఆహారానికి ప్రాధాన్యం.. పిల్లల్లో ఆరోగ్య అవగాహన కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 27 (ప్రజా జ్యోతి)

సిరికొండ మండల కేంద్రంలో గల కిడ్స్ పార్క్ స్కూల్లో జూనియర్ షెఫ్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ ఇంటి









నుంచి వివిధ రకాల ఇంటి ఆహార పదార్థాలను తీసుకువచ్చి, పాఠశాల ప్రాంగణంలో చిన్న చిన్న దుకాణ సముదాయాల మాదిరిగా ఏర్పాటు చేశారు. వాటిని ఇతర విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బందికి విక్రయిస్తూ సందడి చేశారు.ఈ సందర్భంగా పిల్లలు తయారు చేసిన ఆహార పదార్థాలను కొనుగోలు చేసేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున బారులు తీరారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహంగా, ఆనందంగా సాగింది.పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం బయట లభించే కలుషిత ఆహార పదార్థాలకు దూరంగా ఉండి, ఇంట్లో వండిన ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలనే అవగాహన పిల్లల్లో, తల్లిదండ్రుల్లో కల్పించడమేనన్నారు. ఇంటి ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, దీనివల్ల అనారోగ్య సమస్యలు దూరంగా ఉంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే జూనియర్ షెఫ్ డే కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ సయ్యద్ ఆసిఫ్, వైస్ ప్రిన్సిపల్ అయేషా ఫాతిమాతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):

బీర్కూర్ గ్రామానికి చెందిన ఒక ముస్లిం బీద కుటుంబం అలీమా బీ చిన్న కూతురు సనా అనే అమ్మాయి పెళ్లి ఈ నెల డిసెంబర్ 28 ఉండడంతో. అమ్మాయి వాళ్ళ అమ్మ వారం రోజుల క్రితం వచ్చి బీర్కూర్ లయన్స్ క్లబ్ నుండి ఏదైనా సహాయం చేస్తారా అని అడిగినవెంటనే లయన్స్ సభ్యులు, స్పందించి బీర్కూర్ లయన్స్ క్లబ్ సభ్యులు 14,500 రూపాయలు వాళ్ళింటికి వెళ్లి ఈ రోజు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు సితలే రమేష్ , ట్రెజరార్ మేకల గాలయ్య ,జోన్ చైర్మన్ కొట్టూరి సంతోష్ సెట్ ,సీనియర్ లయన్స్ సభ్యులు మేకల విఠల్ ,దత్తు బాబు ,కిషోర్ ప్రభుదాస్ పాల్గొన్నారు.



# నిజామాబాద్‌లో రెండు ఏటీఎంలలో చోరీ

## ఘటన స్థలాల పరిశీలన చేసిన ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ ఐదు ప్రత్యేక బృందాలతో ముమ్మర దర్యాప్తు

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 27 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ నగరంలో శనివారం తెల్లవారుజామున జరిగిన రెండు ఏటీఎం





చోరీల ఘటన స్థలాలను నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ (కామారెడ్డి) పర్యవేక్షించారు. టౌన్–4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్ర బ్రాంచ్‌కు చెందిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎం, అలాగే టౌన్–5 పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలపై గుర్తుతెలియని దొంగలు దాడి చేసి దాదాపు రూ.30 లక్షల నగదు దోచుకెళ్లినట్లు సమాచారం.

ఘటన స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్, చోరీ జరిగిన తీరును, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలను అధ్యయనం చేశారు. ఏటీఎంలు మరియు పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజ్‌ను సేకరించి విశ్లేషణకు ఆదేశించారు. ఈ ఘటనపై క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసులతో కలిసి ఐదు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల పట్టుకోసం చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. నగరంలో ఏటీఎంలు, బ్యాంకులు, జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో రాత్రి పెట్రోలింగ్ పెంచడంతో పాటు జిల్లా ప్రవేశ–నిష్క్రమణ పాయింట్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అదనంగా, ఏటీఎం భద్రతను బలోపేతం చేయడానికి బ్యాంకు అధికారులతో సమన్వయం చేసి అలారం వ్యవస్థలు, సీసీటీవీలు, లైటింగ్ మెరుగుదలపై సూచనలు చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వరెడ్డి, ఏసీపీ రాజా వెంకటరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, 4 టౌన్ ఎస్‌హెచ్‌వో సతీష్ కుమార్, ఎస్ఐ గంగాధర్, బ్యాంక్ మేనేజర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం వేడుకల్లో పోలీస్ నిబంధనలు తప్పనిసరి

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.. ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ హెచ్చరిక

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 27 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లాలో నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా ప్రభుత్వం విధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ స్పష్టం చేశారు.

మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు.నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు అప్రమత్తంగా ఉంటూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, గస్తీ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమాలు, ఫామ్ హౌస్‌లు, క్లబ్బులు, గేటెడ్ కమ్యూనిటీల్లో వేడుకలు నిర్వహించరాదన్నారు. అధిక శబ్దం కలిగించే డీజేలు, క్రాకర్స్ వినియోగాన్ని నిషేధించినట్లు చెప్పారు. సాయంత్రం 6 గంటల నుంచే ప్రత్యేక పోలీస్ బృందాలతో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం.మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు. ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించిన వాహనాలు సీజ్.అధిక వేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదు.గుంపులుగా రోడ్లపై ర్యాలీలు, హంగామా నిషేధం.జిల్లా ప్రజలు పోలీస్ నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కమిషనర్ కోరారు.

# వ్యాపార అభివృద్ధిలో గ్రామ సంఘాలు ముందుండాలి.: ఏపీఎం. ప్రసాద్

సదాశివనగర్ డిసెంబర్27(ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండలం గ్రామ సంఘాలు చిన్న తరహా వ్యాపారాలు





నిర్వహించి ఆదాయ అభివృద్ధి కార్యక్రమంలో ముందుండాలని ఏపీఎం ప్రసాద్ అధ్యక్ష, కార్యదర్శులను కోరారు. మండల మహిళా సమాఖ్య సమావేశం స్థానిక రైతు వేదికలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బాలంభాయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వము ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను డిసెంబర్ 31 లోపు పూర్తిచేయాలని సమైక్య సిబ్బందిని కోరారు. బ్యాంకు లింకేజీ 41 కోట్ల గాను 35 కోట్లు ప్రగతి సాధించినట్లు వెల్లడించారు. గొర్రెల పెంపకం యూనిట్లు మరియు పెరటి కోళ్ల పెంపకం యూనిట్లకు 11 లక్షలు మండల సమాఖ్యకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏపిఎం ప్రసాద్ మాట్లాడుతూ.. మండల సమైక్య ఆర్థిక అంశాలు ఇందిరమ్మ ఇండ్లకు రుణాలు, శ్రీనిధి రుణాలు బ్యాంకు లింకేజీ రుణాల డైరీ యూనిట్ల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య సిబ్బంది అంజయ్య, ప్రతాప్, అంజా గౌడ్, రాజు, భూమయ్య, నరేందర్ రెడ్డి, అకౌంటెంట్ రమేష్, యాదగిరి గ్రామ సంఘాల అధ్యక్షురాలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తాం : బీర్కూర్ యువకులు

బాన్సువాడ/బీర్కూర్ ఆర్‌సీ, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):

బీర్కూర్ మండల కేంద్రంలోని పోచారం కాలనీకి చెందిన ఒక మైనార్టీ నిరుపేద కుటుంబానికి గ్రామ యువకులు మానవత్వంతో ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన కుర్రి కృష్ణ ఆధ్వర్యంలో కొందరు యువకులు కలిసి ఉస్మాన్ అనే నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా కుర్రి కృష్ణ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబానికి చెందిన ఉస్మాన్ కూతురి వివాహ అవసరాల నిమిత్తం తమవంతుగా యువకులు సహాయం అందజేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఎవరికైనా ఎలాంటి ఆపద వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే, యువకులంతా టీం వర్క్‌గా ఏర్పడి సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా, కొత్త ఆలోచనలతో ముందుకు వస్తూ గ్రామాభివృద్ధికి యువత తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు, మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



# ముదేల్లి ఘటనలో హత్యాయత్నం కేసు నమోదు – నిందితుడి అరెస్ట్

గాంధారి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని ముదేల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న దాడి ఘటనపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ముదేల్లి గ్రామానికి చెందిన నట్టొళ్ల నర్సింలు (40) కొత్త బైక్ కొనుగోలు చేసిన నేపథ్యంలో దావత్ ఇస్తానని వరుసకు అల్లుడైన చింతకింది రంజిత్ (20)ను ఇంటికి పిలిచాడు. ఇద్దరూ మద్యం సేవించిన అనంతరం మాటామాట పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో రంజిత్ అక్కడి నుంచి తన ఇంటికి వెళ్తుండగా, నర్సింలు వెనుక నుంచి ఇంట్లో ఉన్న గొడ్డలితో రంజిత్ తలపై దాడి చేశాడు.తీవ్ర గాయాలపాలైన రంజిత్‌ను ఆయన బంధువులు మొదట బాన్సువాడలోని సెవెన్ హిల్స్ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌లోని మనోరమ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం రంజిత్ అక్కడ చికిత్స పొందుతున్నాడు.గాయస్తుడి అన్న ప్రశాంత్ ఫిర్యాదు మేరకు నర్సింలుతో పాటు మరో ఇద్దరిపై, అలాగే దాడికి ప్రోత్సహించిన ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నిందితుడు నర్సింలును ముదేల్లి వద్ద అదుపులోకి తీసుకుని, దాడికి ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకుని, అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు పేర్కొన్నారు.ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోందని, సాక్ష్యాధారాలు సేకరించిన అనంతరం మిగతా నిందితులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అదేవిధంగా, ఈ ఘటనపై అనవసరమైన వదంతులను సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# మానవ సమాజ వికాసానికి కమ్యూనిస్టు సమాజమే పరిష్కారం

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 27 (ప్రజా జ్యోతి):

మానవ సమాజ సమగ్ర వికాసానికి కమ్యూనిస్టు సమాజమే సరైన పరిష్కారమని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో జరుగుతున్న సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సదస్సుకు తరలివెళ్లిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కమ్యూనిజం వర్గ రహిత సమాజ నిర్మాణానికి మార్గమని అన్నారు. శ్రమజీవుల శ్రమకు విలువ ఇచ్చే వ్యవస్థ కమ్యూనిజమేనని, అదే కారణంగా పెట్టుబడిదారులు, కార్పొరేట్లు కమ్యూనిజాన్ని



అంతమొందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సామ్రాజ్యవాద దేశాల మధ్య మార్కెట్ పోటీలు యుద్ధాలకు దారితీస్తున్నాయని, వాటి భారం పేద, మధ్యతరగతి దేశాలపై పడుతున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమసమాజ నిర్మాణం కోసం పేదలు, కష్టజీవులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర సదస్సుకు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్. రమేష్, డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, ఎం. సాయరెడ్డి, మండల నాయకులు ఎం. లింబాద్రి, ఇ. రమేష్, బి. కిశోర్, ఎం. అనిస్ తదితరులతో పాటు నిజామాబాద్ రూరల్–కామారెడ్డి సంయుక్త జిల్లా నుంచి సుమారు 40 మంది కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

# ఘనంగా సన్మానం

## - మున్నూరు కాపు సదర్ సంఘంలో సర్పంచ్, ఉపసర్పంచిలకు సన్మానం

బిక్కనూరు, డిసెంబర్ 27( ప్రజాజ్యోతి ):

భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల్లో భాగంగా ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో భాగంగా జంగంపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికైన వాసు వాణి,



ఉప సర్పంచ్ ప్రకాష్ గౌడ్ లను మున్నూరుకాపు సదర్ సంగం వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎల్లవేళలా గ్రామానికి సంఘానికి తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపింది. ఎలక్షన్ మేనిఫెస్టోలోనీ అభివృద్ధి కార్యక్రమాలన్నీ కూడా దశలవారీగా చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేసింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్

## టియుడబ్ల్యూజే హెచ్ 143

## కలెక్టరేట్ కు తరలి వెళ్లిన జర్నలిస్టులు

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 27( ప్రజా జ్యోతి ):

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నుండి టి యు డబ్ల్యూ జే హెచ్ 143 యూనియన్



నాయకులు జర్నలిస్టులు రాష్ట్ర యూనియన్ సంఘం పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు తరలి వెళ్లారు అర్హులైన జర్నలిస్టులందరికీ తప్పనిసరిగా అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 252 ను సవరించారని వారు డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టారు కామారెడ్డికి తరలి వెళ్లిన వారిలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి అంబిల్పూర్ రాజు జిల్లా ఉపాధ్యక్షులు వై వి ప్రసాద్ జర్నలిస్టులు ఏర్ల శ్రీనివాస్ సంబపూర్ రవి గంగాధర్ మేకల సాయిలు సత్యం సంపత్ తదితరులు ఉన్నారు.

# బీర్కూర్ లో ఈ సి సి ప్రోగ్రాం: సర్పంచ్ అరిగే ధర్మ తేజ

బాన్సువాడ/బీర్కూర్ ఆర్ సి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)

బీర్కూర్ ఈ సీ సీ ఈ ప్రోగ్రాం సందర్భంగా పిల్లల చదువు అవగాహనా నిర్బందా విద్య కాకుండా అట పాటల ద్వారా విద్యను అందించడం. స్పర్శ ద్వారా వస్తువులను





క నిపెట్టడం, వంటి ప్రోగ్రాంలను చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అరిగే ధర్మ తేజ మాట్లాడుతూ పిల్లలకు మంచి చదువును మరియు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. పరిశుభ్రత తప్పకుండ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే. ధర్మ తేజ, వార్డు సభ్యులు, భాస్కర్, స్వరూప,సునీత, ఏ ఎన్ ఎమ్ అంగన్వాడీ టీచర్లు శివాజ్యోతి, సారిక,నాగమణి,లలిత ,వనిత తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం



సిద్దిపేట అర్బన్, డిసెంబరు 27 (ప్రజాజ్యోతి):-అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం లభిస్తుందని తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి పాఠశాల వాతావరణాన్ని అలవాటు చేయాలని మిట్టపల్లి సర్పంచ్ చింతల శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి అంగన్వాడి కేంద్రం 2 లో శనివారం ఈ సి సి ఈ (పూర్వ బాల్య ఆరంభ సంరక్షణ విద్య) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ విద్యార్థులకు ఆట వస్తువులను చాట్ తో తయారుచేసిన అక్షరాలను చూపించి ఆటలు ఆడిపించారు. గర్భవతులు బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పిల్లల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాణి కిషన్, ఏఎన్ఎం విజయ, అంగన్వాడీ టీచర్ పద్మ, వార్డు సభ్యులు మల్లేశం, పరశురాములు, మూర్తి, రాజు, ఆశా వర్కర్, హెల్పర్ తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసి పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- ఆశ వర్కర్లకు 18 వేల వేతనం చెల్లించాలి



సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):- లెప్రసీ బిల్లులతో పాటు పల్స్ పోలియో ఎన్నికల రెమ్యునేషన్ చెల్లించాలని ఆశ కార్మికులకు పద్దెనిమిది వేల ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాల్ స్వామి అన్నారు. శనివారం ఆశ వర్కర్లతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్స్ చేసిన పనికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడం మానుకోవాలని హెచ్చరించారు. ఆశా వర్కర్స్ పై పని ఒత్తిడి తీసుకు వస్తున్నారని స్థానిక అధికారులు కూడా ఆశాలను పని పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పని భారం పెంచినట్టు జీతం కూడా పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలపై చలో హైదరాబాద్ కార్యక్రమం కోసం సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జి భాస్కర్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్ప రవికుమార్, యూనియన్ జిల్లా అధ్యక్షులుమంగళారపు భూలక్ష్మి కార్యదర్శి ప్రవీణ, కవిత, బాలమణి, అరుణ, లక్ష్మి, సంతోష, శారద, శ్రీలత, శోభ, లావణ్య, శ్రీజ్యోతి, రమణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మాంజా దారాల విక్రయం నిషేధం



సిద్దిపేట, డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి) :ప్రమాదాలకు కారణమవుతున్న మాంజా దారాల విక్రయంపై పూర్తిస్థాయి నిషేధం అమలులో ఉందని జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మాంజా దారాలను విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గాలిపటాలను ఎగురవేయడానికి సాధారణ దారాలకు బదులుగా మాంజా దారాలను ఉపయోగించడం వల్ల, వాటికి తగిలి వాహనదారులు, పశువులు, పక్షులు తదితరులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు తరచుగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, జిల్లా వ్యాప్తంగా ఎక్కడా మాంజా దారాల విక్రయం జరగకూడదని ఆదేశించారు.నిషేధాజ్ఞలను ఉల్లంఘించి మాంజా దారాలను విక్రయించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. సంబంధిత అధికారులు జిల్లావ్యాప్తంగా పర్యవేక్షణ పెంచి, మాంజా దారాల విక్రయం జరగకుండా కఠిన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు

# కాంగ్రెస్ లో చేరిన నాంచార్ పల్లి సర్పంచ్



సిద్దిపేట అర్బన్, డిసెంబరు 27 (ప్రజాజ్యోతి): సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్ పల్లి సర్పంచ్ పురమాండ్ల నరసింహారెడ్డి శనివారం మంత్రి వివేక్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. బిజెపి నుండి సర్పంచ్ గా గెలుపొంది బీఆర్ఎస్ లో చేరి మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ లో చేరారు. మంత్రి వివేక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పార్టీని నియోజకవర్గంలో మరింత పటిష్టం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బిక్షపతి, అర్బన్ మండల కాంగ్రెస్ నాయకులు బాలరాజ్ కృష్ణమూర్తి, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి గ్రామంలో నూతన పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రాజాగారి రేణుక రాజా గౌడ్



రాయపోల్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రజలకు తపాల సేవలు మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ రాజాగారి రేణుక రాజా గౌడ్ తెలిపారు. శనివారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోస్టాఫీస్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజా గారి రేణుక రాజా గౌడ్ మాట్లాడుతూ పోస్టాఫీస్ ద్వారా పొదుపు పథకాలు, బ్యాంకింగ్ లావాదేవీలు, ఆధార్ అనుసంధాన సేవలు, ఆసరా పెన్షన్ ఇతర ప్రభుత్వ సేవలు గ్రామస్థాయిలోనే పొందే అవకాశం కలుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి యాదగిరి,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పురోగతికై సర్పంచుల సమిష్టి కృషి

వెల్దుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ



వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 27 భారత రాజ్యాంగం ద్వారా సర్పంచులకు అప్పగించిన అధికారాలు, హక్కులను సముచితంగా ఉపయోగించుకునేలా సర్పంచుల ఫోరం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని వెల్దుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ పేర్కొన్నారువెల్దుర్తి బాలాజీ ఫంక్షన్ హాల్ లో సర్పంచ్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు అందరం పని చేస్తామని, ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ, నిధులు గ్రామ అభివృద్ధికి వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం వైస్ ప్రెసిడెంట్ రంగారెడ్డి, మాజీ మెదక్ మార్కెట్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శాకారం శ్రీనివాస్ గౌడ్,మల్లేష్ గౌడ్, పాటు ఇతర టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 29న ప్రజావాణి

సిద్దిపేట రూరల్, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి): ప్రజల సమస్యలు, వినతులను నేరుగా స్వీకరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్నిఈ నెల 29వ తేదీ సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - మెదక్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- సీసీ కెమెరాలతో చట్ట వ్యతిరేక చర్యలపై ప్రత్యేక నిఘా - జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 27: నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని, పిల్లలు–పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే వేడుకలు జరుపుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు సూచించారు. పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తుందని, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని ఎస్పీ తెలిపారు. ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని, ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సీసీ కెమెరాల ద్వారా గుర్తించి సంబంధితులపై నాన్–బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, డిసెంబర్ 31 రాత్రి ఆర్గనైజ్డ్‌గా వేడుకలు నిర్వహించేందుకు పోలీసు అనుమతి లేదని, టపాసులు మరియు డీజేలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లకు మద్యం విక్రయించ డం నేరమని హెచ్చరించా రు.రహదారులు బ్లాక్ చేయడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించడం, ఇళ్లు, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాలపై రాళ్లు వేయడం, అద్దాలు పగలగొట్టడం, నిషేధిత డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.మద్యం దుకాణాలు నిర్ణీత సమయాల్లోనే మూసివేయా లని, బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏ కార్యక్రమం నిర్వహించినా ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున, ఆన్లైన్‌లో అపరిచితులకు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దని ప్రజలను కోరారు.నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసు అధికారులను లేదా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

# జర్నలిస్టుల హక్కులు కాలరాస్తే చూస్తూ ఊరుకోం

- అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి
- రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలి
- అర్హులైన జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్స్ ఇవ్వాలి
- టియూడబ్ల్యూజే (హెచ్ 143) డిమాండ్
- జిల్లా కలెక్టరేట్ ల ముందు ఆందోళన... డిఆర్ఓ కు వినతి





మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 27 : రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని టీయూడబ్ల్యూజే (హెచ్ 143)ఉమ్మడి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, జిల్లా కన్వీనర్ సురేందర్ రెడ్డి లు విమర్శించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం జర్నలిస్టులు మెదక్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి డిఆర్ఓ భుజంగ రావు కు వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందని వారు అభిప్రాయ పడ్డారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 2014 మార్చి నెలలో జరిగిన జర్నలిస్టు జాతరకు వచ్చిన అప్పటి కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకుందామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఆయన సూచన మేరకు పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను కూడా గుర్తించి ఒకే గొడుగు కిందికి తెచ్చి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం అప్పట్లో దీనిని వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని డెస్క్ జర్నలిస్టులు నిశితంగా గమనించాలని కోరారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు పూర్తవుతున్న నేపథ్యంలో కొత్తగా ఇవ్వబోయే కార్డుల కోసం కొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు పైగా కోత పెట్టె విధంగా ప్రస్తుత నిబంధనలు తెచ్చారన్నారు. ఈ నిబంధనలతో జర్నలిస్టులు తమ హక్కుగా పొందే అక్రెడిటేషన్స్ కార్డులను కోల్పోవడం అనివార్యం అన్నారు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విబేధాలు సృష్టించే విధంగా "మీడియా కార్డును" తేవాలని యోచించడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో తీసుకు వచ్చిన జి.ఓ 239 ప్రకారం అప్పటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. మండల స్థాయిలో లక్ష జనాభా పైన ఉంటే గతంలో అదనంగా కార్డులు ఇచ్చేవారని, ప్రస్తుతం కేవలం మండలానికి ఒక కార్డు, నియోజకవర్గానికి అసలు కార్డులే లేకుండా ఎత్తివేయడం వల్ల పార్ట్ టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇలాంటి జీవో వచ్చి ఉంటుందని తాము భావిస్తున్నామని, రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ లు అందేలా నూతన జీఓను సవరించాలని డిమాండ్ చేశారు. ఇండిపెండెంట్ జర్నలిస్టుల కనీస అనుభవం 10 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల పెంచడం అన్యాయం అన్నారు. 23 వేల అక్రిడేషన్ కార్డులు ఇస్తే ఇక్కడ అర్హులకు కార్డులు ఇవ్వడం లేదని ఢిల్లీకి పోయి ధర్నా చేసిన ఆ ఆంధ్రా సంఘం నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పెద్ద పేపర్లకు, శాటిలైట్ ఛానల్ లకు సైతం భారీ స్థాయిలో కోత విధించారని, అనుభవంలోకి వస్తే కానీ అందరికీ అర్థం కాని విధంగా ఈ జీవో ను తీసుకువచ్చారని అన్నారు. మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులను ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఒకపక్క పిసిఐ కమిటీయే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, అసలు ప్రస్తుతం సభ్యులే లేరని అలాంటప్పుడు ఎవరిని ఈ కమిటీలో సభ్యులుగా చేరుస్తారో అర్థం కావడం లేదన్నారు.ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీఓ ను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టియుడబ్ల్యూజే (హెచ్ 143)సీనియర్ నాయకులు గోపాల్ గౌడ్, సంగమేశ్వర్,గోవర్ధన్ రెడ్డి, రహమద్,రాఘవులు, యాదగిరి, కార్తీక్,సోని రాజు, గిరి, శ్రీనివాస్, ఉషయ్య,శేఖర్ గౌడ్, హమీద్,ఆంజనేయులు, రవి,యాదగిరి,వంశీ, సంగమేశ్వర్,చంద్ర శేఖర్, అరవింద్,జయరాజ్,యూసుఫ్, ఇంతియాజ్ అబ్రహం,రాణి,కే. వేణుగోపాల్, జి. భాస్కర్ గౌడ్, చెంది శ్రీనివాస్, పెద్దిగారి నగేష్ గుప్త, టి. నాగరాజు,మచ్చయాదగిరి,డి.నవీన్,శ్రీకాంత్, రఘు, శ్రీనివాస్, యాదగిరితదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

- ప్రముఖ సామాజిక సేవకర్త డాక్టర్ డి ఓం ప్రకాష్



నారాయణఖేడ్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీరామ మందిరం అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని యువతి, యువకులు ముందుకొచ్చి విజయవంతం చేయగలరని తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజిక సేవకర్త డాక్టర్ డి ఓం ప్రకాష్ అయ్యప్ప స్వామి కోరారు. ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణ దానం కావాలన్నారు. రక్తదానం చేద్దాం ప్రాణదాతలు అవుదాం అన్నారు.నారాయణ ఖేడ్ పట్టణంలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీ రామ మందిరం సమయం: ఉదయం 11 గంటల నుండి రక్తదాన శిబిరం ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు.రక్తదాతలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయగలరని కోరారు.

## రైతుల సౌలభ్యం కోసమే పిఏసిఎస్ ఏర్పాటుకు ప్రయత్నం భాజపా నాయకుడు శివప్రసాద్



కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 27: ఎనగండ్ల, మాందాపూర్ గ్రామాలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) ఏర్పాటుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్టు భారతీయ జనతా పార్టీ సభ్యులు కోరబోయిన శివప్రసాద్ తెలిపారు. పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సూచన మేరకు ఇదివరకు జిల్లా సహకార సంఘం అధికారి కరుణాకర్ వినతి పత్రం అందజేశామన్నారు. కాగా మండల బీజేపీ అధ్యక్షులు పంతులు హరీష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ నేతృత్వంలో శనివారంనాడు నాంపల్లి హైదరాబాద్ పిఏసి ఎస్ కమిషనర్ ఆఫీస్ కు వెళ్లి అసిస్టెంట్ కమిషనర్ రమాదేవి ని కలిసి విషయాన్ని వివరించినట్లు పేర్కొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.వెళ్లిన వారిలో ఒగ్గు మహేష్, మన్నే సుభాష్, కుసంగి శ్రీశైలం, ఏశబోయిన శంకర్, రాందాసు, భూమయ్య, భిక్కనూరి సాయిబాబా గౌడ్, బ్యాగరి సురేష్, పల్లె వెంకటేశం, లింగం,మరియు వై మాందాపూర్ వెంకటేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.




## రామకోటి రామరాజుకు కర్మన్ ఘాట్ దేవస్థాన సన్మానంనేటి యుతకు స్ఫూర్తి రామకోటి రామరాజు



రాయపోల్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):- గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గత 30 సంవత్సరాలనుండి చేస్తున్న ఆధ్యాత్మిక సేవలకు గాను హైదరాబాద్ లోని కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం వారు రామకోటి రామరాజు దంపతులచే ప్రత్యేక పూజలు జరిపి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిచే రామకోటి వ్రాపిస్తూ వారిని ఆధ్యాత్మిక మార్గాన్ని చూపించడమీ కాకుండ నేటి యువతకు రామకోటి రామరాజు స్ఫూర్తి దాయకం అన్నారు. నిరంతరం రామనామ స్మరణ పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంకో దేవాలయ ప్రతినిధుకు పాల్గొన్నారు.

## సిరిసినగండ్ల మాజీ సర్పంచ్ అనారోగ్యంతో మృతి

కొండపాక. డిసెంబరు 27 (ప్రజా జ్యోతి):- కొండపాక మండలం సిరసనగండ్ల మాజీ సర్పంచ్ గూడెపు లక్ష్మారెడ్డి (45 ) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. అనారోగ్యం గురించి కావడంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచ్ లు నాయకులు గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



# పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన బీఆర్ఎస్







**పరిగి, డిసెంబర్ 27(ప్రజా జ్యోతి) :** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన మీడియా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచి రెడ్డి కిషన్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని అన్నారు. ప్రాజెక్టు పనులపై దృష్టి సారించకుండా తట్టెడు మట్టి తీయకుండ, నిరాధార వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సోయి తెచ్చుకొని వెంటనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామస్థాయి, మండల స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, మొండి వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు ఏకగ్రీవంగా ప్రాజెక్టు పూర్తి విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నిర్ణయించారు.

# ప్రజాభిప్రాయ సేకరణను తక్షణమే రద్దు చేయాలి

**తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సహా కన్వీనర్ కన్నెగంటి రవి**

**మోమిన్ పేట డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేటలో డిసెంబర్ 30న నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సహ కన్వీనర్ కన్నెగంటి రవి డిమాండ్ చేశారు. శనివారం మోమిన్ పేట మండల కేంద్రంలో పవిత్ర హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇత్తనాలు పరిశ్రమ ప్రాజెక్టు ప్రజల జీవన హక్కులకు విఘాతం అని తెలంగాణ పీపుల్స్ జయంతి యాక్షన్ కమిటీ సహ కన్వీనర్ కన్నెగంటి రవి అన్నారు ఈ నెల 30న మోమినిపేటలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణను సరైన సమాచారం లేకుండా పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలో లోపాలు ఉండగానే నిర్వహించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన విమర్శించారు ఈ పరిశ్రమల వల్ల హానికర వాయువులు ప్రమాదకర రసాయనాలు విడుదలై భూగర్భ జలాలు వ్యవసాయ ప్రజల ఆరోగ్యం తీవ్రంగా నష్టపోయే




ప్రమాదం ఉందన్నారు వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మోమిన్ పేటలో కాలుష్య పరిశ్రమలు స్థాపించడం రైతుల భూములకు నీటి వనరులకు తీవ్ర హాని చేస్తుందని ఆయన తెలిపారు నీటి కొరత ఉన్న ఈ ప్రాంతంలో కాలుష్యం నీటి అవసరము ఎక్కువగా కలిగిన పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం అన్యాయమని ఆయన స్పష్టం చేశారు. అందుకని ఇంటర్నల్ కంపెనీ ఏర్పాటు కోసం డిసెంబర్ 30న చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ తక్షణమే రద్దుచేసి కాలుష్య ప్రాజెక్టుకు ఇచ్చిన అనుమతులను రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా యంత్రాంగాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

**నూతన కమిటీ ఎన్నిక :** కాలుష్య వ్యతిరేక పోరాట నూతన కమిటీ ఎన్నిక కొనింటి సురేష్ కన్వీనర్ కో కన్వీనర్ సోమారపు రవి,కమిటీ సభ్యులు ఆర్ మహిపాల్, వై గీత,వై మహేందర్, ఉప్పలి మల్కయ్య మంతనపల్లి రవి, సుదర్శన్, ఆర్ నవీన్, రతన్ రాజ్, స్థానిక రైతు నాయకులు యాదయ్య, నరసింహులు, కరుణానిధి రైతు స్వరాజ్య వేదిక నాయకులు ఆర్ రాములు, కావాలి వర్మ, అమరేశ్వర్, ఉన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక చొరవతో పని చేస్తే సంతృప్తి కలుగుతుంది

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి డిసెంబర్ 27(ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపి పనిచేయడం వల్ల ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రాష్ట్ర ఎన్నికల కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా రెవెన్యూ, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ఉద్యోగ బాధ్యతలలో భాగంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించాలన్నారు. బదిలీపై వెళ్తున్న లింగ్యా నాయక్ రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపారని కలెక్టర్ తెలిపారు. అధికారుల దృష్టిలో మానవత్వం ఉన్న వ్యక్తిగా, మృదు స్వభావిగా, సౌమ్యులుగా గుర్తింపు తెచ్చుకోవడం అంటే లింగ్యా నాయక్ కలుపుగోరుతనానికి నిదర్శనమని కలెక్టర్ కొనియాడారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా అధ్యాయనం చేసి పరిష్కరించడంలో తన కృషి ఎంత ఉందని కలెక్టర్ అన్నారు. బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో పనిచేయడం వల్ల మంచి అనుభూతిని పొందానన్నారు. ఈ ప్రాంత వాతావరణం అనారోగ్యానికి గురికాకుండా సహకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని నాయకులు, ప్రజలు తమ సహాయ సహకారాలు అందించడం వల్ల ఉద్యోగ ధర్మాన్ని కూడా ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించగలిగానని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా అందరిని భాగస్వాములు



చేస్తూ ముందుకు వెళితే సమస్యల పరిష్కారం సులువుగా అవుతుందని ఆయన అన్నారు. వీడ్కోలు సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, డిఆర్ఓ మంగీలాల్, జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్, డిబిసిడిఓ కమలాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసిలో విలీనమైన కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలి



- తెలంగాణ మున్సిపల్ సంగం (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి
- జిహెచ్ఎంసిలో విలీనమైన మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు ఇవ్వాలని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళకు వినతి పత్రం

**రాజేంద్రనగర్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** జిహెచ్ఎంసిలో విలీనమైన కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ సంగం (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ శంషాబాద్ జోన్ ఏర్పాటు చేయడం జరిగిందని,నూతనంగా శంషాబాద్ జోనల్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు అనేపు ప్రభు, శంషాబాద్ మండల ఏఐటిసియు సీనియర్ నాయకులు నర్రాగిరి, ఏఐటియుసి సీనియర్ నాయకులు యాదగిరి,శంషాబాద్ జిహెచ్ఎంసి జోన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ కే చంద్రకళకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జోనల్ కమిషనర్ కు కార్మికుల సమస్యల మీద వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటర్న్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన శంషాబాద్ జోన్ లో ఉన్నటువంటి ఆదిభట్ల, బడంగ్ పేట్, జల్ పల్లి, శంషాబాద్ సర్కిల్‌లలో పనిచేస్తున్న కార్మికులందరికీ మున్సిపల్ వేతనాలు కాకుండా జిహెచ్ఎంసి పరిధిలో ఇస్తున్నటువంటి వేతనాలు అమలు చేయాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కమీషనర్ ను కోరారు. జోనల్ కమిషనర్ స్పందిస్తూ తప్పకుండా జిహెచ్ఎంసి మాదిరిగానే వేతనాలు అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు అమలు చేస్తామని చెప్పడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# రాత్రికి రాత్రి రోడ్డుపై గుంతలు

- ఉదయం భారీ ట్రాఫిక్ జామ్
- జేసీబీ సహాయంతో గుంతలు పూడ్చి ట్రాఫిక్ సర్దుబాటు చేసిన పోలీసులు






**బోయినపల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లి బాపూజీ నగర్ చౌరస్తా పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు తవ్వడం కలకలం రేపింది. ఈ ఘటనతో శనివారం తెల్లవారుజామున ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. ఉదయం వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లిన వాహనదారులు, పాదచారులు, ముఖ్యంగా కూరగాయల వ్యాపారులు రోడ్డు మధ్య ఉన్న గుంతల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నడిరోడ్డుపై ఎలాంటి అనుమతులు లేకుండా గుంతలు తవ్వడం ఏమిటని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే ట్రాఫిక్ ఎస్ఐ దేవిదాస్ ఆధ్వర్యంలో సిబ్బంది వెంకటేష్, చెన్నయ్య, మోతీలాల్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని జేసీబీని రప్పించారు. సమీపంలో ఉన్న నిర్మాణ వ్యర్థాలను ఉపయోగించి గుంతలను పూడ్చివేసి ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు. దీంతో గంటల తరబడి నిలిచిపోయిన వాహనాల రాకపోకలు మళ్లీ సజావుగా కొనసాగాయి. నడిరోడ్డుపై గుంతలు తవ్విన వ్యక్తులపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

# అయ్యప్ప మాలధారణలో శబరిమల యాత్రకు సిద్ధమవుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

- సికింద్రాబాద్ గణేష్ టెంపుల్, వేంకటేశ్వర పెరుమాళ్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు
- వేద పండితులచే ఆశీర్వచనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం సికింద్రాబాద్లోని గణేష్ టెంపుల్, వేంకటేశ్వర పెరుమాళ్ దేవాలయాలను సందర్శించారు. అయ్యప్ప స్వామి మాలధారణ చేసి శబరిమల యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా ఆయన ఆలయాలను దర్శించుకుని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాలకు విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్కు ఆలయ అధికారులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. వేద పండితులచే ఆశీర్వచనం అందజేయడంతో పాటు స్వామివారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టెంపుల్ కమిటీ చైర్మన్లు ప్రభాకర్ యాదవ్, వెంకట్రాజు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## మూగ జీవాలకు ఉచిత నట్ట నివారణ మందులు పంపిణీ



**మోమిన్ పేట డిసెంబర్ 27 ప్రజాదర్బార్ :** మోమిన్ పేట మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో శనివారం మేకలు, గొర్రెలకు ఉచిత నివారణ మందులు వేయడం జరిగిందని పశువైద్యాధికారి వై గీత గ్రామ సర్పంచ్ వరప్రసాద్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలోని పశుకాపర్లు మూగజీవాలకు ఉచిత నట్ట నివారణ మందులు వేయించుకోవాలని అన్నారు ఈనెల 31 వరకుమూగ జీవాలకు నట్ట నివారణ మందులు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, మూగజీవాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం



**మోమిన్ పేట డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట మండల పరిధిలోని చిన్న కొల్కొంద గ్రామంలో చాకలి నరసింహులు అనారోగ్యంతో శనివారం మృతి చెందడంతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్ మృతురాలి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు కలిసి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల కలిసి మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి, చెన్నారెడ్డి, జగన్నాథం, రాములు, నర్సింలు, బాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పల్లె దావఖానాలను పట్టించుకోని ప్రభుత్వం

**బిజెపి సీనియర్ నాయకులు వడ్ల వెంకటేశం చారి**

**ధారూర్ డిసెంబర్ 27( ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల పాలనను గాలికి వదిలేసిందని బీజేపీ సీనియర్ నాయకులు,వడ్ల వెంకటేశం చారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెలో కట్టించిన పల్లె దావాఖానల పరిస్థితి దారుణంగా ఉందన్నారు.మొమిన్ కాలన్ గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన పల్లె దవాఖాన నేటికి పనులు పూర్తి కాలేదని అన్నారు.ప్రజలకు పల్లె దవాఖానను అందుబాటులోకి తెస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పల్లె దవాఖానలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.మనవడి విలాసం కోసం ఫుట్ బాల్ పేరిట కోట్ల రూపాయలు వృధా చేశారని ఆరోపించారు.జిల్లాలో ఉన్న అన్ని పల్లె దవాఖానాలను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 164 వారం అన్నదానం

**- హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్**





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 164వ వారం అన్న ప్రసాదం స్థానికులతో కలిసి హోప్ ఫౌండేషన్ అన్నె అపర్ణ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు.అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నగరానికి చేరుకున్న బజాజ్ పూణే గ్రాండ్ టూర్-2026 ట్రోఫీ




**హైదరాబాద్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ సైక్లింగ్ ఉత్సాహాన్ని మరింత చేరువ చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం మద్దతుతో పూణే జిల్లా పరిపాలనచే నిర్వహించబడుతున్న బజాజ్ పూణే గ్రాండ్ టూర్-2026 ట్రోఫీ నగరానికి చేరుకుందని బజాజ్ పూణే గ్రాండ్ టూర్ రేస్ టెక్నికల్ డైరెక్టర్ పినాకి బైసాక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్త ట్రోఫీ పర్యటనలో హైదరాబాద్ ఐదవ గమ్యస్థానంగా నిలిచిందన్నారు. ఈ ట్రోఫీ ఆవిష్కరణ, భారత దేశపు మొట్ట మొదటి యూసీఐ 2.2 వర్గీకృత అంతర్జాతీయ రోడ్ సైక్లింగ్ రేస్‌కు సన్నాహాలకు కొత్త ఊపునిచ్చిందని చెప్పారు. పారంపర్యం స్ఫూర్తితో రూపొందించిన ఈ ట్రోఫీని ప్రభుత్వం, క్రీడా రంగంలోని సీనియర్ నాయకుల సమక్షంలో ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు(క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కె.శివ సేన రెడ్డి, వైస్ చైర్మన్, ఎండీ ఎ.సోనిబాల దేవి(ఐఎఫ్ఎస్), స్పోర్ట్స్ ఐజిపి ఎం.రమేష్(ఐపీఎస్), రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.మల్లారెడ్డి హాజరైనట్లు చెప్పారు.

## వేంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 27.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ వార్డు-5 వాసవీ నగర్లో శనివారం మణిగండ్ల ఆంజనేయులు, హరి శంకర్ సోదరులు శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నాయకులు సతీష్ గుప్త పాల్గొన్నారు.

# భీమారంలో బేతని హాస్పిటల్ ప్రారంభోత్సవం

భీమారం డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)
భీమారం మండల కేంద్రంలో శనివారం రోజున బేతని హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ప్రారంభించారు.యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.అయన మాట్లాడుతూ మండల ప్రజలకు



అందుబాటులో ఉండి మంచి వైద్య సేవలు అందించాలని డాక్టర్ జాషువాను (MBBS)కోరారు. ఇట్టి కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మకిలి ఇజ్రాయిల్, బక్కురి నరేష్, ఉత్కం శంకర్ గౌడ్, పెద్దిరెడ్డి,స్వామి తదిరులు పాల్గొన్నారు..

# జగిత్యాల జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్వో ఆకుల శ్రీనివాస్ ఆకస్మిక మృతి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 27,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శనివారం రోజు ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు, ఆయన హఠాత్తుగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, సహచరులు శోకసంద్రంలో మునిగిపోయారు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య రంగంలో అంకిత భావంతో పనిచేస్తూ, బాధ్యతాయుత అధికారిగా మంచి గుర్తింపు పొందిన శ్రీనివాస్ మరణం వైద్య శాఖకు తీరని లోటుగా వారు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఈ విషాద వార్త



వెలువడగానే కలెక్టరేట్ సిబ్బంది, వైద్య విభాగ సహచరులు, మిత్రులు,బంధువులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటికి చేరుకుంటున్నారు.ఆయనతో కలిసి పనిచేసిన పలువురు అధికారులు భావోద్వేగానికి లోనయ్యారు, సేవాభావంతో మానవీయ విలువలతో విధులు నిర్వహించిన వ్యక్తిగా డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఎప్పటికీ గుర్తుండిపోతారని పలువురు అభిప్రాయపడ్డారు.

# జగిత్యాల జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్వో ఆకుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 27,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శనివారం రోజు ఉదయం ఆకస్మికంగా మృతి చెందగా విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఉదయం డా.



శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వైద్య రంగం లో డా.శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ డా.శ్రీనివాస్ కి నివాళులు అర్పించిన వారిలో జగిత్యాల జిల్లా వైద్య అధికారులు,వివిధ హోదాల్లో ప్రభుత్వ అధికారులు నాయకులు తదితరులు ఉన్నారు.

# కొండగట్టులో అభివృద్ధి పనులకు నిధులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

జగిత్యాల టౌన్,డిసెంబర్ 27, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ లో కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న అభివృద్ధి పనులకు తిరుమల తిరుపతి దేవస్థానమ్ (టీటీడీ) బోర్డు రూ.35 కోట్ల 19 లక్షల నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నిధులతో 2000 మంది భక్తులకు సరిపడే దీక్షా విరమణ మండపంతో పాటు 96 గదుల సత్రం నిర్మించనున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పాత్రను గుర్తు చేస్తూ, ఆయన అభిమానులు ఆలయ ప్రాంగణంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ చేసిన కృషికి కృతజ్ఞతగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. భక్తుల సౌకర్యాల పెంపే లక్ష్యంగా ఈ నిర్మాణాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని, దీని వల్ల రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే



భక్తులకు మరింత సౌకర్యం కలగనుందని అభిమానులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన శ్రేణులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై పవన్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కొండగట్టు ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి, జాతీయ స్థాయి పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ నిధులు విడుదలైనట్లు నాయకులు తెలిపారు.

# జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్

బీర్ పూర్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):
బీర్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సర్పంచ్ ఏలమట్ల హరీష్ ఆకస్మాత్తుగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేసి,
వంటల రుచిని మరియు పాఠశాలలోని వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. బీర్ పూర్ లో పారిశుధ్య పనుల తనిఖీ గ్రామంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను బీర్ పూర్ మండల పంచాయతీ
అధికారి మధుసూదన్ శనివారం పరిశీలించారు. సర్పంచ్ ఏలమట్ల హరీష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పనులను క్షేత్రస్థాయిలో సందర్శించిన ఎంపీఓ, వీధుల శుభ్రత మరియు మురుగు కాలువల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్తుల ఆరోగ్య దృష్ట్యా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిరంతరం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు మరియు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జితేందర్, వార్డు సభ్యులు మందా సుభాష్, పూదూరు సతీష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# 252 జీఓ సవరించాలని జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

**-252జీఓ అమలు అక్రిడిటేషన్ల 10మంది వేల మందికి ముప్పు**
**-టీయుడబ్ల్యూజే హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్**

జగిత్యాల టౌన్, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి
నూతన అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 252 జీవో కొన్ని నిబంధనలతోరాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లను కోల్పోయే ప్రమాదం ఏర్పడనుందని టీయుడబ్ల్యూజే హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 252 జీవోలో తక్షణమే సవరణ చేయాలని కోరుతూ శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ధర్నా చేశారు.ఈ ప్రజాస్వామ్య విలువలు, పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తూ ప్రభుత్వం నూతన అక్రిడేషన్ల కోసం జీవో జారీ చేయడం అభినందనీయమైన అంశమే అయినప్పటికీ, ఇందులోని కొన్ని నిబంధనలు జర్నలిస్టుల జీవనోపాధికి తీవ్ర ముప్పుగా మారాయని వారు పేర్కొన్నారు గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం పెద్ద పత్రికలకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 మంది కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేయగా, నూతన జీవో నం.252లో ఈ సంఖ్యను వరుసగా 12, 3కి తగ్గించడం వల్ల అనేక మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోల్పోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇదే విధంగా జిల్లా స్థాయిలోనూ కోతలు విధించారని విమర్శించారు.జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ మాట్లాడుతూ మీడియం పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కూడా గణనీయమైన తగ్గింపు విధించడమే కాకుండా, గతంలో కేబుల్ ఛానళ్లకు రాష్ట్ర స్థాయిలో ఐ అండ్ పిఆర్ ద్వారా ఇచ్చే 12 అక్రిడిటేషన్లను పూర్తిగా రద్దు చేయడం ఆందోళన కరమన్నారు. జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ మాట్లాడుతూ గతంలో ప్రసారాలు జరుగుతున్న కేబుల్ చానల్ కు ప్రతి జిల్లాకు నాలుగు అక్రిడిటేషన్లు మంజూరు చేయగా, ఇప్పుడు ఒక్క జిల్లాకు కేవలం రెండు



మాత్రమే ఇవ్వడం వల్ల జర్నలిస్టులపై తీవ్ర ప్రభావం పడనుందని తెలిపారు. నేషనల్ కౌన్సిల్ మెంబర్ సిరిసిల్ల శ్రీనివాస్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇంతకుముందు నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్లు ఇచ్చేవారని, నూతన జీవోలో ఆ విధానాన్ని పూర్తిగా తొలగించడం అన్యాయమని విమర్శించారు. అలాగే ఒక లక్ష జనాభా ఉన్న మండలానికి ఒక అక్రిడిటేషన్, అంతకంటే ఎక్కువ జనాభా ఉంటే రెండో అక్రిడిటేషన్ ఇచ్చే విధానాన్ని కూడా రద్దు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ మీడియా కార్డు పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసంతృప్తికి దారితీస్తోందని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ ప్రతిష్ఠకు కూడా భంగం కలిగించే అవకాశముందని అభిప్రాయపడ్డారు.15 వేల కంటే తక్కువ9 సర్క్యులేషన్ ఉన్న చిన్న పత్రికలకు కూడా ఈ జీవో ద్వారా అన్యాయం జరుగుతోందని,గతంలో నియోజక వర్గ స్థాయిలో ఇచ్చే అక్రిడిటేషన్లు పూర్తిగా తొలగించడం వల్ల అనేక మంది జర్నలిస్టులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.డెస్క్,ఫీల్డ్ జర్నలిస్టులు అన్న తేడా లేకుండా అందరినీ అక్రిడిటెడ్ జర్నలిస్టులుగా గుర్తిస్తూ, జర్నలిస్టుల హక్కులు,గౌరవం, ఉపాధిని పరిరక్షించేలా జీవో నం.252లో తగిన సవరణలు చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. గంగాధర్, కోరుకంటి విజయ్ కోశాధికారులు కటుకం రాజేశ్, గోపిగౌడ్ , ఎండీ సాజిద్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేశం, శివకుమార్, పుల్లా శ్రీనివాస్, నవీన్,హరీష్,రత్నాకర్, కటుకం గణేష్ ప్రభాకర్ సంతోష్ ముకేశ్ జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఘన విజయం – ప్రజలకు

ముస్తాబాద్, డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి):
ముస్తాబాద్ మండలంలో ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించి, పార్టీపై అపార విశ్వాసం చాటిన మండల ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ముస్తాబాద్ మండల శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) నాయకత్వంలో సిరిసిల్ల నియోజకవర్గంలో గతంలో జరిగిన అభివృద్ధిని గుర్తించి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేక పాలనపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రజాస్వామ్య పోరాటానికి ప్రజలు మద్దతు పలికినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ ముస్తాబాద్ మండల పార్టీ పక్షాన ప్రభుత్వం ముందు క్రింది



డిమాండ్లు ఉంచుతున్నామని తెలిపారు యాసంగి పంటకు సంబంధించిన రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి. గతంలో ఇవ్వని రైతుబంధు బకాయిలను పూర్తిగా చెల్లించాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పట్ల కొంతమంది అనుచితంగా మాట్లాడుతున్న భాషను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ముఖ్యమంత్రి హోదాకు తగ్గట్టుగా భాష, ప్రవర్తన మార్చుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.
ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, రైతుల హక్కుల కోసం, తెలంగాణ ఆత్మగౌరవం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు

# పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్ అందజేత

వేములవాడ డిసెంబర్, 27:ప్రజ జ్యోతి.
వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి స్కూల్ లో 2024– 25 సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది ఈ సందర్భంగా విద్యార్థినులు బొప్ప భార్గవి, కనపర్తి సింధూరి లకు మరియు తల్లిదండ్రులను కూడా గౌరవించారు.విద్యార్థి ఉన్నత చదువులకు ప్రోత్సాహంగా స్కూల్ యాజమాన్యం ల్యాప్‌టాప్‌ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీ సన్నిధి వెంకటకృష్ణ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు ఈ ఉత్తమ ఫలితాలు సాధించిన ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# నూతనంగా ఎన్నికైన సర్పంచులను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

కోనరావుపేట: డిసెంబర్.27(ప్రజా జ్యోతి)
కోనరావుపేట మండలం సుద్దాల గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పల్లిమక్త సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్ సుద్దాల సర్పంచ్ కుంటెల్లి నాగరాజు లను ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులను పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.
నూతనంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ... తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారూ

# అంబారిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి యుట్యూబ్ ఛానల్,భక్తి పాటను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 27,ప్రజాజ్యోతి
జగిత్యాల అర్బన్ మండల అంబారిపేట శ్రీవెంకటేశ్వర స్వామి వారి మీద రూపొందించిన భక్తి పాటను, శ్రీ వెంకటేశ్వర భక్తి యూట్యూబ్ చానల్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించిన జగిత్యాల



ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.భక్తి పాట రూపొందించడానికి కృషి చేసిన పాట రచన సిరికొండ రాజేశం,సింగర్ ప్రభ,సంగీతం సందీప్ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అభినందించారు.

# రోడ్డు ఆక్రమణపై కఠిన హెచ్చరికలు ఏ.ఎస్.పి

## వేములవాడ లో ఏ.ఎస్.పి రుత్విక్ సాయి పర్యటన

వేములవాడ డిసెంబర్, 27:ప్రజ జ్యోతి.
ట్రాఫిక్ రూల్స్, రోడ్డు నిబంధనల అమలులో భాగంగా వేములవాడ పట్టణంలో వేములవాడ ఏ.ఎస్.పి రుత్విక్ సాయి ప్రధాన రహదారులను సందర్శించారు. ఈ సందర్భంగా బైపాస్ రోడ్డులో ఉన్న కూరగాయల మార్కెట్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు.
రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న కూరగాయల వ్యాపారులను గుర్తించిన ఏ.ఎస్.పి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రోడ్డు పక్కన మాత్రమే వ్యాపారం చేయాలని పలు సూచనలు చేశారు. ప్రజలకు



ఇబ్బందులు కలిగేలా రహదారులపై వ్యాపారాలు కొనసాగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వ్యాపారులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో టౌన్ సిఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మోర్రాయిపల్లె సర్పంచ్ మెంగని శ్రీనివాస్ బీజేపీలో చేరిక

ముస్తాబాద్, డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి ):
ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ముస్తాబాద్ మండలంలోని మోర్రాయిపల్లె గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన మెంగని శ్రీనివాస్ గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో అధికారికంగా చేరారు.
ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మెంగని శ్రీనివాస్‌కు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభినందనలు తెలిపారు.



గ్రామాభివృద్ధి, ప్రజాసేవను మరింత సమర్థవంతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో బీజేపీ పార్టీలో చేరినట్లు మెంగని శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

# గూడెం కొండ చెరువు నీటిని పంట పొలాలకు విడుదల

ముస్తాబాద్, డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి ):
గూడెం గ్రామంలోని కొండ చెరువు నుండి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు గ్రామ నాయకులు, వ్యవసాయదారులు పాల్గొన్నారు.చెరువు నీరు విడుదల కావడంతో పంటలకు అవసరమైన సాగునీరు అందుబాటులోకి వచ్చిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నీటి విడుదల వల్ల పంటలు మంచి దిగుబడులు సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి చర్యలు ఎంతో దోహదపడతాయని నాయకులు తెలిపారు.



# గూడెం గ్రామ సర్పంచ్‌ను ఘనంగా సన్మానించిన కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ కనిమేని చక్రధర్ రెడ్డి

ముస్తాబాద్, డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి ):
గూడెం గ్రామ సర్పంచ్ తాటి పెల్లి శంకర్ ను కరీంనగర్ పార్లమెంట్ కో–కన్వీనర్ కనిమేని చక్రధర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సర్పంచ్ చూపుతున్న కృషిని ఆయన అభినందించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రైతు సంక్షేమం, పేదల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొని సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ ఐక్యంగా పనిచేయాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.
ఈ సన్మాన కార్యక్రమం గ్రామంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పిందని, ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పాల్గొన్నవారు తెలిపారు.



## జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి నేడు ఉదయం 11.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కలవు శ్రేణులు అందరు విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు, అదే విధంగా బ్లాక్,మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జాతీయ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవమును పురస్కరించు కొని,కాంగ్రెస్ పార్టీ జెండాను అన్ని మండలాల్లో, గ్రామ గ్రామాన ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించాలని కోరారు.ఏ ఐ సి సి ఆదేశానుసారం,టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బ్లాక్ ,మండల,పట్టణ అధ్యక్షులకు మనవి,మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం లో గాంధీ పేరును తొలగించి, ఉపాధి హామీ పథకం మార్పులు చేసినందు లకు నిరసనగా నేడు మధ్యాహ్నం 02.00 గంటలకు మండల కేంద్రాలలో గాంధీ విగ్రహాల దగ్గర,గ్రామ గ్రామాన గాంధీ విగ్రహాల దగ్గర నిరసన తెలియజేయగ లరని పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

### రేగుల గూడెం గ్రామపంచాయతీలో

## మూగజీవాలకు నట్టల మందు పంపిణీ



కారేపల్లి, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మూగ జీవాలైన గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి చేతుల మీదుగా గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయటం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని మూగజీవాల రైతులు ప్రతి ఒక్కరూ తప్పకుండా వారి గొర్రెలకు నట్టల నివారణ మందు వేయించుకోని వ్యాధుల నుండి జీవాలను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి భూక్య వెంకటేష్, పశు వైద్య సిబ్బంది వై కృష్ణ, రవి, గొర్రెల రైతులు కోటయ్య, శ్రీను, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలను తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్ఐ సిబ్బంది

- బెల్ట్ షాపులో మద్యం పట్టివేత కేసు నమోదు - ఎక్సైజ్ ఎస్సై వసంత



కారేపల్లి, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల మద్యం దుకాణాలను సింగరేణి ఎక్సైజ్ ఎస్సై బి. వసంత శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సాధారణంగా మద్యం దుకాణాలలో క్రయవిక్రయాలతో పాటు మద్యం శాంపిల్స్ను పరిశీలించడం జరిగింద న్నారు. అయితే గ్రామాల్లోని బెల్ట్ షాపులో తనిఖీల్లో భాగంగా సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన కొన్ని మద్యం సీసాలను కనుగొన్నామని దీనిపై విచారణ నిర్వహించి సంబంధిత బాధ్యులపై కేసు నమోదు చేయనున్నట్టు తెలిపారు. మద్యం దుకాణాలలో నిబంధనలకు అనుగుణంగానే విక్రయాలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

## మండల ప్రజలు ఆధార్ సెంటర్ ను సద్వినిగం చేసుకోవాలి

సర్పంచ్ మేదర టోనీ



కారేపల్లి, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని ప్రజలు మండల కేంద్రమైన కారేపల్లి లో నిర్వహించు ఆధార్ సెంటర్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి గ్రామ సర్పంచ్ మేదర టోనీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 29వ తారీకు నుంచి 31 వ తారీకు వరకు ( సోమ, మంగళ, బుధ వారాలలో) ఆధార్ క్యాంపు పోస్టల్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో సింగరేణి గ్రామ పంచాయతీ కార్యాలయం లో నిర్వహిస్తున్నారు. ఇందులో కొత్త ఆధార్ కార్డు తీసుకోవటం, ఫోన్ నెంబర్ మార్చుకోవటం, పేరు మార్చుకోవటం, అడ్రస్ మార్చుకోవటం, రాష్ట్రం పేరు కూడా మార్చుకునే అవకాశమున్నందున మండల పరిధిలోని సమస్త ప్రజానీకం ఈ మూ డు రోజులు ఆధార్ క్యాంపు ను వినియోగించుకోగలరని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్

- కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కారేపల్లి, డిసెంబర్27, ప్రజా జ్యోతి:తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలతోనే ప్రజలు ఆకర్షితులై వేరువేరు పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెంలో ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన స్థానిక సర్పంచ్ దండు ప్రవీణ్, ఉపసర్పంచ్ ఎట్టి సంధ్యారాణి శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పగడాల మంజుల ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సర్పంచ్ దండు ప్రవీణ్,ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా విజయం సాధించిన సర్పంచులు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లచ్చిరాం,భూక్య కస్నా, వాంకుడోత్ హర్జా,కుంజా వెంకటేశ్వర్లు,ఈసం భద్రం,పాల్తీయా శివాజీ,కన్నం శ్రీను,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పైసా ప్రజల అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తున్నాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క - మల్లు12 వేల 500 కోట్లతో వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా

- 8 వేల 600 కోట్లతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

- నేలకొండపల్లి మండలం అనంత సాగర్ లో ఏర్పాటు చేసిన

33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం., మంత్రి పొంగులేటి









ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకే ఖర్చు చేస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పీ.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించి అనంతనగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు రాకుండా, వ్యవసాయ అవసరాలు, ప్రజల గృహ అవసరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలని స్థానిక ప్రజా ప్రతినిధి మంత్రి వర్యులు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే మంజూరు చేసి అతి తక్కువ సమయంలోనే నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.గత పాలకులు రాష్ట్ర ప్రజలపై 8 లక్షల కోట్ల భారీ అప్పుల భారం మోపినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేయలేదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ప్రతి సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యుత్తు వ్యవసాయానికి ఉచితంగా అందిస్తుందని అన్నారు.13 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ 96 లక్షల పేద కుటుంబాలకు మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. కోటీ మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ చీరలను ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందని డిప్యూటీ సీఎం తెలిపారు. గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరు మీద ప్రజలను మోసం చేస్తే ప్రజా ప్రభుత్వం ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, వీటి నిర్మాణానికి ప్రభుత్వం 22 వేల 500 కోట్ల రూపాయలను కేటాయించిం దని ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.రైతులు పండించిన సన్న వడ్లకు దేశంలో ఎక్కడా లేని విధంగా మద్దతు ధరతో పాటు 500 రూపాయలు క్వింటాల్ కు బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. మహిళల తరపున ఆర్టీసీ సంస్థకు 8 వేల 600 కోట్లు ఖర్చు చేసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం కోరారు.మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 కోట్ల 25 లక్షల రూపాయలతో అనంత సాగర్ లో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, కోటి 75 లక్షల రూపాయలతో కామంచికల్ లో నిర్మించ నున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఒకేరోజు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.గత పాలకులు ధనిక రాష్ట్రం తెలంగాణను స్వలాభం కోసం దోచుకుని ప్రజా ప్రభుత్వం పై 8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని మంత్రి విమర్శించారు.పేద ప్రజల ముఖాలలో ఆనందం చూడాలని లక్ష్యంతో ఎన్ని కష్టాలు ఉన్న ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు.పేదలకు సంక్షేమం అమలు చేస్తూనే రోడ్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు వంటి మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. గత పాలకులు చేసిన మంచి పనులను కొనసాగిస్తూ వాటికి అదనంగా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గురుకులాల్లో పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు చేశామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.ఎన్.పీ.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ* రాష్ట్ర పురోగతి కోసం విద్యుత్ శాఖ తరపున చాలా వేగంగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని,లోడ్ సమస్యలు ఉన్న ప్రాంతంలో వెంటనే సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నామని, అనంత సాగర్ లో 33/11 కేవీ సబ్ స్టేషన్ ను 4 నెలల కాలంలో పూర్తి చేశామని అన్నారు.పాలేరు నియోజకవర్గం పరిధిలో 8 కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను సరి చేశామని అన్నారు. వ్యవసాయానికి, గృహ వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన లైన్స్ నిర్మాణం ఎప్పటికప్పుడు చేపడుతున్నామని సిఎండి తెలిపారు.విద్యుత్ అంబులెన్స్ ల ద్వారా ఎక్కడైనా మరమ్మత్తులు ఏర్పడిన వెంటనే సరి చేస్తున్నామని,వాతావరణ ప్రభావిత సమస్యలు వచ్చినపుడు కూడా అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా పున:రుద్ధరిస్తు న్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరా యంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు.జిల్లాలో ఎక్కడ సబ్ స్టేషన్ నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చిన వారం, 10 రోజులలో అవసరమైన స్థల కేటాయింపులు చేయడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు.2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ అభివృద్ధి సాధించే క్రమంలో విద్యుత్ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రైతులకు 620 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, 200 కోట్లు ఖర్చు చేసి 2 లక్షల 45 వేల పేద కుటుంబాలకు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు.నూతనంగా జిల్లాలో ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీలో సుపరిపాలన అందించే దిశగా శిక్షణ కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం డిప్యూటీ సిఎం, మంత్రివర్యులు, కలెక్టర్ కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వెన్నపూసల సీతారాములు, హరినాథ బాబు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాసా చారి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్యే సింగర్ విడుదలను వ్యతిరేకిస్తు పిఓడబ్ల్యు నిరసన




కొత్తగూడెం డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి): ఉత్తరప్రదేశ్లో 2017లో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసి, బాలిక తండ్రిని హత్య చేసిన బిజెపి ఎమ్మెల్యే కులదీప్ సెంగర్ ను సుప్రీంకోర్టు ఏ శిక్ష లేకుండా విడుదల చేయడానికి ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకురాలు సాయి బాను తీవ్రంగా ఖండించారు.ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసి న్యాయం కోసం కోర్టుకెళ్లిన తండ్రిని హత్య చేసిన బిజెపి ఎమ్మెల్యేకు ఢిల్లీ కోర్టు ఉత్తరప్రదేశ్ సుప్రీంకోర్టు కోర్టులు నేరస్తులకి అండగా నిలబడ్డాన్ని తీవ్రంగా వ్యతిరేకిద్దాం. ఈ ఘటనకు దేశవ్యాప్తంగా నిరసనలు తెలియజేసి అంతకుల శిక్షించాలని ఆందోళనలు చేసినప్పుడు బాధితులకు అండగా నిలబడతామని ప్రకటించిన కోర్టులు రాజ్యంగాలు పాలకులు నేరస్తులకు ఇప్పుడు అండగా నిలబ డ్డారని వారు అన్నారు దీనిని బట్టి చూస్తే మహిళల మనగడకు ప్రశ్నార్ధకంగా మారుతుందని భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు కాల రాయపడుతున్నాయని ప్రజలు ప్రజాస్వామ్యవా దులు అంత నేరస్తుడికి ఇచ్చిన బెయిల్లు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం నేరం చేసిన వారిని మన ధర్మ శాస్త్రం ప్రకారం మహిళలను కించపరుస్తున్నారని వారిని అభివృద్ధి కాకుండా చైతన్యం కాకుండా అడ్డుకోవడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని నిరసిస్తూ బాధితుల కుటుంబానికి న్యాయంగా అండగా నిలబడదాం న్యాయం జరిగే వరకూ పోరాడుదాం నేరస్తుడైన బిజెపి ఎమ్మెల్యే కురదీప్ సింగర్ ను శిక్షించాలని ప్రగశీల మహిళా సంఘం కోరారు. ఈ కార్యక్రమంలో సంధ్య,నాగ మణి, కరుణ, రాజేశ్వరి, లక్ష్మి, మంగ,లత,ఆదిలక్ష్మి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టడం దుర్మార్గం

- కేంద్రం తీరుతో ప్రమాదంలో పర్యావరణం

- ఆపరేషన్ కక్కర్ పేరుతో అదివాసీలపై యుద్ధం ప్రకటించి ప్రజాస్వామ్యాన్ని కోని చేస్తున్న కేంద్రం

అడవి బిడ్డల హక్కులను కాలరాస్తే సహించం

- ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజాతిరుగుబాటు

- ఉద్యమాలు తప్పవు - జనవరి 18 ఖమ్మం నగరంలో సీపీఐ శతవసంతాల ముగింపు ఉత్సావాలు

- 5 లక్షల మందితో భారీబహిరంగ నిర్వహణకు కార్యాచరణ రూపొందించాం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని









కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రజలకోసమా అదాని, అంబానీలాంటి కుబేరులకోసమా తేల్చాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వర రావు భవన్ లో శనివారం జరిగిన సీపీఐ జిల్లా సమితి సభ్యుల సమావేశం లో కూనం నేని ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజాతిరుగుబాటు ఉద్యమాలు తప్పవునీ, మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోంద న్నారు. కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయి స్టులను సైతం డెడ్లైన్ పెట్టి మరీ చంపుతున్నారని మండిపడ్డారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదని, శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణహోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. క మ్యూనిస్టు సిద్ధాంతాలు ఆచరణీయమైన వని, మనుష్యులను హతమా ర్చినంత మాత్రాన సిద్ధాంత పునాదులను కదిలించలేర న్నారు. సిపిఐ భారతదే శంలో ఆవిర్భవించి వందేళ్లు అవుతుందని, భారత స్వతంత్ర సంగ్రామంలో కూడా తనదైన పాత్ర పోషించి స్వదేశ కాంక్ష రగిలించి తమ ప్రాణాలను దేశంకోసం పణంగా పెట్టారని గుర్తు చేశారు. ఈ వందేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారం, పేదలు, కార్మికులు, రైతుల పక్షాన నిరంతర పోరాటాలు సాగించిన ఘనత సిపిఐదే అన్నారు. మరోవందేళ్లయినా ప్రజా క్షేత్రంలో మనగలమని, ఇదే స్పూర్తితో నిరంతర పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం మరిన్ని బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జనవరి 18తేదిన ఖమ్మం కేంద్రంగా సిపిఐ శతవసంత ఉత్సవ ముగింపు సభ ఐదు లక్షల మందితో జరగనుంది. ఈ ముగింపుకు 45 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టుల పనైపోయిందని అవాకులు చెవాకులు పేలే వారికి ఈ వేడుక కనువిప్పు కావడంతో పాటు దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా మిగిలిపోతుందని చెప్పారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా మాట్లాడుతూ పాలకులు ప్రజలకిచ్చిన హామీలను నిలుపుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురుకాక తప్పదన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరాటం చేసి విజయతీరాలకు చేరిందని, సిపిఐని నిలువరిం చాలని ప్రయత్నించిన వారికి నిరాశే మిగిలిందని చెప్పారు. ఎర్రజెండా వనై పోయిందని కారుకూతలు కూసే వారికి గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టని, సిపిఐని లేకుండా చేద్దామని చూసిన అనేక పార్టీలు కాల గర్భంలో కలిసిపోయాయని గుర్తుచేశారు. అధికారం, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, ప్రజలను నమ్మించి మోసంచేసే పాలకులను నిలదీస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతటి ఉద్యమానికైనా, త్యాగానికైనా వెనుకాడబోమని చెప్పారు. జనవరి 18న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ 5 లక్షల మందితో జరగనుందని, ఆ సభకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది తరలివస్తున్నట్లు చెప్పారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు మిరియాలు రంగయ్య, సర్ రెడ్డి పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, వై ఉదయ భాస్కర్, మున్నా లక్ష్మీ కుమారి, కే సారయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, రేసు ఎల్లయ్య, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, వీరస్వామి, భూక్య దాసురు, బంధం నాగయ్య, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్.కె ఫహీం,మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బందికి ముగిసిన శిక్షణా తరగతులు

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 27 – ప్రజాజ్యోతి:

ఈనెల 22 నుండి 28 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరిగిన 38వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ & ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు శనివారం తో ముగిసాయి. ఈ కార్యక్రమానికి యం. డి జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యస్&పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు







ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి యం.డి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ... ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ , ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్&పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరిగినదని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, మరియు భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరిగినదని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నపుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు. శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు సెక్యూరిటీ సిబ్బందిచే నిత్యావసర సరుకులను వితరణ గావించారు. కోర్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన జె. రాంబాబు, ఆర్. లక్ష్మణ్ కు బహుమతి ప్రదానం చేశారు. డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ వందనసమర్పణ గావించారు.

## అథ్లెటిక్, త్రో బాల్, సిమ్మింగ్ మీట్ రీజినల్ పోటీలు

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 27 – ప్రజాజ్యోతి:

సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలో డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అథ్లెటిక్, త్రో బాల్, సిమ్మింగ్ మీట్ రీజినల్ పోటీలు నిర్వహించారు. కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియా వారికీ ప్రకాశం స్టేడియం,





సిఈఆర్ క్లబ్ లో ఈ పోటీలు ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సీనియర్ పిఓ మతిన్ ఇంచార్జ్ (హానరరీ సెక్రటరీ), కొత్తగూడెం ఏరియా ఎఐటియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ఐఎన్టియుసి యూనియన్ ప్రతినిధి సిహెచ్ సాగర్ ప్రారంభించినారు. ఇంచార్జ్ (హానరరీ సెక్రటరీ), సీనియర్ పిఓ మతిన్ మాట్లాడుతూ... క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి రీజనల్ లెవెల్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పాల్గొన్ని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని క్రీడలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులకు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఎఐటియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ఐఎన్టియుసి యూనియన్ ప్రతినిధి సిహెచ్ సాగర్ స్పోర్ట్స్ కో– ఆర్డినేటర్ భూక్యా భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, అథ్లెటిక్ మీట్ కెప్టెన్ కే శ్రీనివాసరెడ్డి, క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



నేడు ఉదయం 11.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కలవు శ్రేణులు అందరు విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు, అదే విధంగా బ్లాక్,మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జాతీయ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవమును పురస్కరించుకొని,కాంగ్రెస్ పార్టీ జెండాను అన్ని మండలాల్లో, గ్రామ గ్రామాన ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించాలని కోరారు.ఏ ఐ సి సి ఆదేశానుసారం,టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బ్లాక్ ,మండల,పట్టణ అధ్యక్షులకు మనవి,మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం లో గాంధీ పేరును తొలగించి, ఉపాధి హామీ పథకం మార్పులు చేసినందులకు నిరసనగా నేడు మధ్యాహ్నం 02.00 గంటలకు మండల కేంద్రాలలో గాంధీ విగ్రహాల దగ్గర,గ్రామ గ్రామాన గాంధీ విగ్రహాల దగ్గర నిరసన తెలియజేయగలరని పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## రేగుల గూడెం గ్రామపంచాయతీలో మూగజీవాలకు నట్టల మందు పంపిణీ

కారేపల్లి, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మూగ జీవాలైన గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి చేతుల మీదుగా



గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయటం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని మూగజీవాల రైతులు ప్రతి ఒక్కరూ తప్పకుండా వారి గొర్రెలకు నట్టల నివారణ మందు వేయించుకోని వ్యాధుల నుండి జీవాలను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి భూక్య వెంకటేష్, పశు వైద్య సిబ్బంది వై కృష్ణ, రవి, గొర్రెల రైతులు కోటయ్య, శ్రీను, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పూసుకుంట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**పూసుకుంట గ్రామాన్ని పర్యటక కేంద్రముగా రూపొందిస్తాం**

**ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే కొండరెడ్ల _ గుత్తి కోయల గ్రామాల్లో వెలుగులు నింపాలి**

**పూసుకుంట అభివృద్ధి ప్రారంభత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల**

కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి:

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే కొండరెడ్లలో గిరిజన కుటుంబాలలో వెలుగులు నింపేలా ఐటీడీఏ ప్రణాళికలు సిద్ధం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవడానికి జిల్లా కలెక్టర్ , ఐటీడీఏ పీవో అన్ని శాఖల అధికారులతో నెలవారి మాస్టర్ ప్లాన్ తయారుచేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టి పూసుకుంట గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం న దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజనుల కుటుంబాలతో పాటు ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్న గుత్తి కోయ కుటుంబాలకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని, చేతివృత్తులు అంతరించకుండా ఐటీడీఏ ఆధ్వర్యంలో చేయూత అందించాలని, కొండరెడ్ల గిరిజన కుటుంబాల అభివృద్ధికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. ముఖ్యంగా ఈ గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణం, అంగనవాడి భవనము,



పాఠశాల భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయులు చూడాలని, ఐదవ తరగతి కంటే పై చదువులు చదివే పిల్లలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న గురుకుల పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వ్యవసాయం చేసుకుంటున్న రైతుల భూముల వివరాలు, చిన్న పిల్లలకు హెల్త్ కార్డులు, జీవిత బీమా సౌకర్యం అలాగే మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. ప్రతి రైతు పంట పొలాలలో ఉన్న జామాయిల్ చెట్లను తీయించివేసి పామాయిల్ చెట్ల మొక్కలను వేయించి అంతర్ పంటలుగా కూరగాయలు కానీ ఇతర పంటలు వేసుకొని జీవనోపాధి పెంపొందించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. కొండరెడ్ల కుటుంబాలు కోరిన విధంగా ఏప్రిల్ వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని అలాగే సబ్ సెంటర్ నిర్మాణం గ్రామపంచాయతీ భవనం పామాయిల్ మొక్కల పెంచుకునే కుటుంబాలకు బోరు సోలార్ తో కరెంటు సౌకర్యం కల్పిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు రాని కుటుంబాలకు త్వరలో అందరికీ ఇండ్లు వచ్చేలా చూస్తామని అన్నారు. కొండరెడ్ల గ్రామాలకు క్యాజ్ వేలు, చెప్తాల నిర్మాణం, రోడ్డు సౌకర్యం కొరకు దాదాపు 30 కోట్ల రూపాయలు కేటాయించామని ఏప్రిల్ మాసానికి పనులు ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా కొండ రెడ్ల గిరిజన కుటుంబాలలోని ప్రతి సభ్యుడు సంవత్సరానికి ₹1000 చెల్లిస్తే ఐదు రకాల ప్రమాదాల వలన 15 లక్షల రూపాయలు బీమా వస్తుందని సంబంధిత అధికారులు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని అన్నారు. నాగరిక సమాజంలో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయో అదే రీతిలో ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రాధాన్యమని ఆయన అన్నారు. అనంతరం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల కాలంలోనే కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి అన్ని కొండరెడ్ల గ్రామాలలో అన్ని సౌకర్యాలు కల్పించామని, ముఖ్యంగా గ్రామాలకు రోడ్లు కరెంటు నీరు వ్యవసాయానికి సంబంధించిన అన్ని వనరులు సమకూర్చామని, 237 కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు వందశాతం ఇల్లు అందించామని, అశ్వరావుపేట నియోజకవర్గానికి 11 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని ముఖ్యంగా పూసుకుంట గ్రామంలో 21 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ చేసి అందించామని, గోగులపూడి, తిరుమలకుంట, గాండ్లగూడెం, కట్టుకూరు ఏప్రిల్ నాటికి మిగతా కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ప్రతి కుటుంబం అందివచ్చిన వనరులను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో ముందుండాలని అన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న కొండరెడ్ల కుటుంబాలు ఏ సమస్య వచ్చిన వెంటనే నా



దృష్టికి తీసుకొని రావాలని, ఏ సమస్య ఉన్న ముందుగా గ్రామ సర్పంచికి తెలియజేయాలని అలాగే వివిధ శాఖల అధికారులు ముఖ్యంగా తాసిల్దార్, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ కొండరెడ్ల కుటుంబాల ఇంటింటికి తిరిగి వారికి కావాల్సిన మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకోవాలని అన్నారు. కొండరెడ్ల రైతుల భూముల వివరాలు ఆన్లైన్లో పొందుపరిచి ప్రతి గ్రామపంచాయతీలో ప్రదర్శించాలని, వ్యవసాయ అధికారులు రైతులు వారి పంట పొలాలలో వేసే పంటలను పరిశీలించాలని అన్నారు. కొండరెడ్ల కుటుంబాలు వ్యవసాయం మీదే కాక హార్టికల్చర్, సెరికల్చర్ హారముల పై దృష్టి సారించాలని, రైతులు సొసైటీ ఏర్పాటు చేసుకుంటే 90% సబ్సిడీతో పట్టు పురుగుల పెంపకం, కోళ్ల ఫారాలు, మేకల పెంపకం వంటి చిన్న పరిశ్రమలు పెట్టుకొని జీవనోపాధి పొందవచ్చు అని అన్నారు. పట్టుపురుగుల పెంకపం కొరకు మలబరి తోటలు పెంచుకుంటే నెలకు లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని, అలాగే కౌజు పిట్టల పెంపకం వంటి ఫారాలు కూడా ఏర్పాటు చేసుకోవచ్చని కానీ రైతులు కొద్దిగా కష్టపడితే ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మాట్లాడుతూ దట్టమైన అటవీ ప్రాంతంలో జీవించే కొండ రెడ్ల కుటుంబాల రాబోయే తరానికి విద్య వైద్యం మౌలిక వసతుల కల్పనకు ఐటిడిఏ ద్వారా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ముఖ్యంగా పూసుకుంట గ్రామానికి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఈ గ్రామస్తులు కోరిన విధంగా గతంలో టెంట్ హౌస్, వ్యవసాయానికి సంబంధించిన రైతులకు ఐదుగురికి కరెంటు మోటార్లు, అందించామని ఇంకా 12 మంది రైతులకు అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, అలాగే పవర్ టిల్లర్స్, సోలార్ లైట్లు, రెండు డ్రిప్ ఇరిగేషన్ కి సంబంధించిన మిషన్లు అందించామని, యువకులకు నైపుణ్యాలు పెంపొందించుకొనుటకు వివిధ రంగాలలో ప్రత్యేక శిక్షణలు అందించి వారి జీవనోపాధికి కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం 18 మంది కొండ రెడ్ల గిరిజన రైతులకు 75 ఎకరాలలో పామాయిల్ మొక్కలు పెంచుకోవడానికి ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్లో పామాయిల్ మొక్కలు నాటి, ఊట్ల రాజారెడ్డి పొలంలోని డ్రిప్ ఇరిగేషన్ మోటారు ప్రారంభించారు. ఒక కోటి 5 లక్షల రూపాయల విలువగల జన్మన్ పథకం కింద శాంక్షన్ అయిన ఇండ్లకు సంబంధించిన అర్హత పత్రాలు 18 మంది కొండ రేడ్ల గిరిజనులకు అందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఊట్ల మాధవరెడ్డి, సత్తెమ్మ, ముత్తారెడ్డి లకు ఒక లక్ష 80 వేల 440 రూపాయల విలువగల కరెంటు మోటార్లు, యాట్ల నాగిరెడ్డి ఉమ్మల రాజిరెడ్డి 24 వేల రూపాయల విలువగల తైవాన్ స్ప్రే మిషన్లు, యాట్ల శ్రీదేవి 50 వేల రూపాయల విలువగల రెండు ఫ్లోర్ మిల్స్ మిషన్లను మరియు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరలు మంత్రివర్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, హౌసింగ్ పి డి. రవీంద్రనాథ్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, టీజీ ఆయిల్ ఫ్యాడ్ రాధాకృష్ణ, ఆర్ అండ్ బి డీఈ నాగేశ్వరరావు, ఎంపీఓ రామారావు, ఇన్చార్జి తాసిల్దార్ వాణి, హౌసింగ్ ఏఈ రాము, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, పూసుకుంట సర్పంచ్ ఊట్ల రాజిరెడ్డి మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులకు జూపల్లి గుడ్ ఆఫర్

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి వినూత్న ఆలోచన**

**ఆదివాసీ గూడెం నుంచి మహా నగరం వైపు**

**ఆదివాసీలకు హైదరాబాద్ విజ్ఞాన యాత్ర**

**అక్కడి చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ఆకాశహర్మ్యాలు, నగర జీవన విధానాన్ని చూపిస్తాం**

**ఆదివాసీ గూడేల్లో పక్కా ఇళ్ల నుంచి పలక, బలపం దాకా..**

**అన్ని సౌకర్యాలు సమకూరుస్తాం**

**కుమ్మరికుంట ఆదివాసీలతో మంత్రి జూపల్లి ముచ్చట**

**సాంస్కృతిక మార్పిడి ద్వారా గిరిజన గూడెల వికాసం**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

ఉట్నూరు, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):

ఆదిలాబాద్ జిల్లా ఆదివాసి గి రిజనులకు ఉమ్మడి జిల్లా ఇ న్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గుడ్ ఆఫర్ ఇచ్చారు. ఆది వాసీలను ఆధునిక ప్రపంచం తో మమేకం చేసేందుకు పర్యా టక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇం చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారా వు ఒక వినూత్న నిర్ణయం తీ సుకున్నారు. ప్రకృతి ఒడిలో ఉ న్న మినీ కాశ్మీర్ గా పిలిచే ఉ మ్మడి ఆదిలాబాద్ ను చూడ టానికి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు వస్తుంటా రు. కానీ, ఇక్కడే పుట్టి పెరిగిన అడవి బిడ్డలకు ఆధునిక ప్ర పంచం ఎలా ఉంటుందో తెలి యక పోవడం నన్ను కలచివే సింది. అందుకే, కుమ్మరికుంట గూడెం ఆదివాసీలను ప్రత్యేక బస్సుల్లో రాష్ట్ర రాజధాని హైద రాబాద్‌కు తీసుకువెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నగరంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ఆకాశహర్మ్యాలు, మెట్రో రైళ్లు నగరవాసుల జీవన విధానాన్ని



చూపిస్తాం" అని మంత్రి ప్రకటిం చారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచేలా హైదరాబాద్ లో వారికి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి ఆటలను కూడా చూపిస్తామని చెప్పారు. మీరు కేవలం అడవికి పరిమి తం కాకూడదు, బయటి ప్రపం చాన్ని చూడాలి, జ్ఞానంతో మీ బతుకులను, మీ ప్రాంతాన్ని అ భివృద్ధి చేసుకోవాలి అని మం త్రి ఆకాంక్షించారు. ఈ పర్యట నకు అయ్యే రవాణా, భోజన, వసతి ఖర్చులన్నీ భరిస్తామని హామీ ఇచ్చారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం కుమ్మరికుంట ఆది వాసీ గూడెన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. నా గరికతకు ఆమడ దూరంలో, కొండ కోనల మధ్య బతుకు లీడుస్తున్న గిరిజనులతో ఆయ న నేరుగా ముచ్చటించి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసు కున్నారు.దేశానికి స్వాతం త్ర్యం సిద్ధించి 78 వసంతాలు గడిచినా, నేటికీ ఆదివాసీ గూడెల్లో దుర్భర పరిస్థితులు కొన సాగడం విచారకరమనిమంత్రి జూపల్లి కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీల జీవ న ప్రమాణాలు ఇంకా మెరుగు పడకపోవడంపై అధికారులతో చర్చించి, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.మీ పిల్లలను బడికి పంపి గొప్పగా చదివించాలి, అది వారి భవిష్యత్తును మారుస్తుంది. దాంతో పాటు, మీరు కూడా కనీసం సంతకం పెట్టడం నేర్చుకోవాలి. అక్షర జ్ఞానం ఉం టే అది మీకు మరింత భరోసా నిస్తుంది, అక్షరాస్యత సాధించి, జీవనప్రమాణాలను



మెరుగు పరుచుకోవడమే కుమ్రం భీం, రాంజీ గోండు లాంటి మహనీ యులకు మనమిచ్చే అసలైన ఘన నివాళి అని వారిలో స్ఫూర్తిని నింపారు. చదువు కోవడానికి కావాల్సిన పలక, బలపం, ఇతర సౌకర్యాలు ఉ చితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఆదివాసీలకు కూ డు, గూడు, విద్యా, వైద్యం వం టి ప్రాథమిక అవసరాల కల్పన కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించేలా చర్యలు తీసుకుం టాం" అని మంత్రి స్పష్టం చేశా రు. వృద్ధులకు దుప్పట్లు పంపి ణీ చేశారు.

## మళ్లీ యూరియా కష్టాలు మొదలు

మొదటిపేజీ తరువాయి..

వానకాలంలో యూరియా కోసం గంటల తరబడి క్యూలోనే ఉన్న అన్నదాతలకు 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్'తో చిక్కుల్లోకి నెట్టింది. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాల్సింది పోయి, ఎరువుల కష్టాలను మరింత ఎక్కువ చేసేలా రూపొందించిన యాప్ అందుబాటులోకి తెచ్చింది.ఈ యాప్‌ను ప్రారంభించిన తొలిరోజునే పనిచేయకపోవడం గమనార్హం. దీంతో రైతులకు యాసంగిలో కష్టాలు తప్పేలా లేవనే వాదనలు వినిపిస్తున్నాయి. అసలే అంతంత మాత్రం చదువులతో సేద్యం చేసుకుంటున్న రైతన్నకు మొబైల్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవాలంటే కత్తి మీద సాములాంటిదేనని పేర్కొంటున్నారు. గతంలో ఇచ్చినట్లే ఎరువులను పాత పద్ధతిలోనే ఇవ్వాలని రైతులు కోరుతుతన్నారు. ఫోన్ల గురించి మాకు తెలియదు. మేము ఇప్పటికీ చిన్న ఫోన్లనే వాడుతున్నం. ఎప్పుడు, ఎలా బుక్ చేసుకోవాలో మాకు తెలియదు. వానకాలంలో ఇచ్చినట్లు గోదాంలో పైసలు కట్టి తీసుకపోయినట్లు ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నారు.సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ చాలా మంది రైతుల వద్ద ఆండ్రాయిడ్ ఫోన్లు లేవు. ఇప్పటికీ కీ ప్యాడ్ ఫోన్లనే ఉపయోగిస్తున్నారు. ఒకవేళ ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్నా యాప్‌లో ఎరువులు బుక్ చేయడం , ఓటీపీలు చెప్పడంపై ఏ మాత్రం అవగాహన లేదు. ఈసారి యాసంగికి కూడా కష్టాలు తప్పేలా లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. చాలా మంది రైతులకు ఎరువుల షాపుల పేర్లు కూడా తెలియని పరిస్థితి. యాప్‌లో ఎరువులను బుక్ చేసుకుంటే ఊరు, దుకాణం పేరు నమోదై ఉంటుంది. ఏ షాపు పేరు బుక్ చేస్తే అదే దుకాణానికి వెళ్లి ఐటీ నంబర్ చెబితేనే ఎరువులు ఇస్తారు. లేకపోతే ఎరువులు తీసుకోవడం కుదరదు.

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 ్ఠ÷ల్ అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గిందని వివరించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం అని సజ్జనార్ తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు చాలా గట్టిగా యాక్షన్ తీసుకుంటారున్నారు. పెట్రోలింగ్ మెరుగుగా చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో ఉంది.. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారు.. ఈ క్రమంలో కమిషనర్ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. హైదరాబాదులో నేరాల సంఖ్య 15శాతం తగ్గినట్లు వెల్లడించారు. మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈ ఏడాది176 హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి..

166 కిడ్నాప్ కేసులు 4536 చీటింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. ఈ ఏడాది మహిళలపై జరిగిన నేరాలు ఆరు శాతం పెరిగాయి. అందులో 405 అత్యాచారం కేసులు, 119 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. సైబర్ క్రైమ్ పై అవేర్‌నెస్ తీసుకురావడంతో చాలా వరకు కేసుల సంఖ్య తగ్గాయని సీపీ తెలిపారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి మృతిచెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప–2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా... తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967